



మడకశిర ప్రాంతంలో సాగు చేసిన రాగి పంట

- రాగి పంట వేస్తే.. కొనుగోలుకు హామీ
- సాగు పెంచేలా చేసి.. కొనుగోళ్లు మరచిన వైనం
- అమ్ముకోలేక రైతుల అవస్థలు
- దళారులను ఆశ్రయిస్తున్న వైనం
- తక్కువ ధరకు విక్రయిస్తూ నష్టాల పాలు

నమ్మించి నట్టేట ముంచారు..!

అన్నదాతకు వైసీపీ ప్రభుత్వం మోసం

కరువు రైతును ప్రభుత్వమే మోసం చేసింది.. నమ్మించి.. నట్టేట ముంచింది.. రాగి సాగు చేస్తే.. లాభాలు వస్తాయనీ, ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని.. పాలకులు నమ్మబలికారు.. అధికారులు రైతుల వద్దకెళ్లి మరీ చెప్పారు.. దీంతో అన్నదాతలు రాగి సాగు చేశారు.. పంట కోతకొచ్చింది.. కొంటామన్న ప్రభుత్వం పత్తాలేదు.. ఎక్కడ అమ్ముకోవాలో.. ఎవరికి అమ్ముకోవాలోనని.. అన్నదాత దిక్కులు చూస్తున్నాడు.. పంట అధికంగా వేయడంతో ధరలు కూడా పడిపోయాయి.. దళారులు చెప్పిందే రేటుగా మారింది.. చేసేదిలేక రైతులు పంటను దళారులకు అప్పజెబుతున్నారు.. నష్టాలపాలవుతున్నారు.. ప్రభుత్వం మాటలు నమ్మి.. నిండా మునిగిపోయామని మండిపడుతున్నారు..

పుట్టపర్తి, ఏప్రిల్23(ఆంధ్రజ్యోతి): 'తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశం ఉంది. రాగి పంట సాగు విస్తీర్ణం పెంచండి. పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందం'టూ రైతులను నమ్మించారు. ప్రభుత్వ పెద్దల మాటలు విని రైతులు రబీలో బోరుబావులు, చెరువుల కింద విస్తారంగా పంట సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయానికి కొనుగోళ్లు చేయకుండా ప్రభుత్వం చేతులెత్తేసింది. ఎన్నికల కోడ్ సాకుతో దాటవేస్తోంది. ఈనేపథ్యంలో రాగి రైతులు పంటను విక్రయించుకునేందుకు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీనిని దళారులు అమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా ధరలు తగ్గించి, కొనుగోలు చేస్తామంటున్నారు. రైతులకు వేరే మార్గంలేక వారు చెప్పిన ధరకే పంట దిగుబడిని విక్రయించి, నష్టాలపాలవుతున్నారు.

తీవ్ర నష్టం

రాగి సాగుకు ఎకరాకు రూ.20 వేలదాకా పెట్టుబడి ఖర్చులు వచ్చాయని రైతులు చెబుతున్నారు. పంట బాగా పండితే 15 నుంచి 20 క్వింటాళ్ల దాకా దిగుబడి వస్తుంది. ప్రస్తుతం తీవ్ర వర్షాభావంతో బోరుబావుల్లో నీరు అడుగంటిపోవడం, మండే ఎండల కారణంగా పంట దిగుబడి తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.3846తో కొనుగోలు చేసినా రైతుకు రూ.39 వేల దాకా రాబడి వస్తుంది. ఇందులో పెట్టుబడి రూ.20 వేలు పోయినా.. రూ.19 వేల దాకా గిట్టుబాటవుతుంది. ప్రస్తుతం పంట చేతికొచ్చింది. కొనుగోలు చేస్తామన్న పాలకులు పత్తాలేరు. కొనుగోలు కేంద్రాలు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేస్తుందనీ, తమకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయట్లేదని పాలకులు సాకులు చెబుతున్నారు. వెరసి.. రైతును నమ్మించి, నట్టేట ముంచారు. పాలకుల మాటలు నమ్మి, రైతులు విపరీతంగా రాగి పంట సాగు చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఎక్కడ విక్రయించుకోవాలో అర్థంకాక అన్నదాతలు అయోమయంలో పడ్డారు. బహిరంగ మార్కెట్‌లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. పంట దిగుబడి అధికంగా రావడం, రైతులకు వేరే గత్యంతరం లేకపోవడాన్ని దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ధరలను ఇష్టారాజ్యంగా తగ్గిస్తున్నారు. రైతులు చేసేదిలేక వారు చెప్పిన ధరలకే పంటను విక్రయిస్తున్నారు. రాగి కింటాల్ ప్రస్తుతం రూ.2500తో దళారులు కొనుగోలు చేస్తున్నారు. ఈలెక్కన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పోల్చుకుంటే రైతులు క్వింటాల్‌పై రూ.1300కిపైగా నష్టపోతున్నారు. రూ.2500తో ఎకరాలోని దిగుబడి 10 క్వింటాళ్లను విక్రయించినా రూ.25వేలు మాత్రమే వస్తోంది. ఇది పెట్టుబడి ఖర్చులకే సరిపోతోందని అన్నదాతలు వాపోతున్నారు. ప్రభుత్వం నమ్మించి.. ఇంత మోసం చేస్తుందనుకోలేదని వారు మండిపడుతున్నారు.

మోసపోయా..

నాకున్న ఎకరా భూమిలో రాగి సాగు చేశా. రూ.20 వేలదాకా పెట్టుబడి వచ్చింది. 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో క్వింటాల్ రూ.2800తో వారం కిందట హిందూపురంలో విక్రయించా. వచ్చినదంతా పెట్టుబడి ఖర్చులకే సరిపోయింది. పాలకుల మాటలు విని మోసపోయా.

- వెంకటరెడ్డి, సీ కొడిగేపల్లి, మడకశిర మండలం



దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది



రాగి సాగు చేస్తే ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరలో కొనుగోలు చేస్తుందని వ్యవసాయ శాఖ, ఆర్బీకే సిబ్బంది పొలం వద్దకు వచ్చి చెప్పారు. ప్రభుత్వమే కొంటుందన్న నమ్మకంతో ఎకరాన్నరలో రాగి పంట వేశా. కోతవేసి, కళ్లంలో వారంరోజులు ఎదురుచూశా. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి క్వింటాల్ రూ.2900తో విక్రయించా. ధరలు లేక నష్టపోయా. ప్రభుత్వమే మాట మీద నిలబడకుంటే ఎలా?

- కృష్ణారెడ్డి, మామిడిమాకులపల్లి, లేపాక్షి మండలం

మద్దతు ధర ఏదీ?



రాగి పంటకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.3846 ఇచ్చి పౌరసరఫరాల శాఖ ద్వారా కొనుగోలు చేస్తామని వ్యవసాయ శాఖ.. రైతులను రాగి సాగులోకి దింపింది. జిల్లావ్యాప్తంగా రబీ సీజన్‌లో బోరుబావులు, చెరువుల కింద 3237 ఎకరాల్లో రాగి పంట పెట్టారు. మడకశిర, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, పెనుకొండ నియోజకవర్గాల్లో అధికంగా పంట వేశారు. గత ఖరీఫ్‌లో ఆర్బీకేల ద్వారా 50 శాతం సబ్సిడీలో రాగి విత్తనం సరఫరా చేశారు. రబీలో మాత్రం రాయితీ విత్తనం ఇవ్వలేదు. వ్యవసాయ శాఖతోపాటు డ్వామా, ఉద్యానవన, డీఆర్‌డీఏ అధికారులు కూడా రాగి సాగు చేయాలని రైతులకు తెలిపారు. మార్కెట్‌లో రాగికి మంచి డిమాండ్ ఉందనీ, పంట సాగు చేస్తే మంచి ఆదాయం వస్తుందనీ, పైగా ప్రభుత్వమే మద్దతు ధరతో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నమ్మిన రైతులు సాధారణం కంటే మూడు రెట్లు అధిక విస్తీర్ణంలో పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట కోత వేస్తున్నా కొనుగోలు చేసేందుకు పౌరసరఫరాల శాఖ ముందుకు రావట్లేదని రైతులు అంటున్నారు.





కోత వేస్తున్న వైనం

పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేస్తుంది


రాగి సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుందని రైతులకు వివరించి, అవగాహన కల్పించాం. రబీలో సాగు విస్తీర్ణం పెంచాం. పంట కంకి, కోత దశలో ఉంది. రైతుల నుంచి పంటను పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేయాల్సి ఉంది.

- సుబ్బారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

రబీలో రాగి పంట కోతలు మొదలయ్యాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల నుంచి పంట కొంటాం. ఎప్పుడనేది త్వరలోనే వెల్లడిస్తాం.

- అశ్వత్థనారాయణ నాయక్, డీఎం, పౌరసరఫరాల శాఖ



కల్లంలో రాగిపంట

30లోగా రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ రుసుం చెల్లించాలి

కొత్తచెరువు, ఏప్రిల్ 23: పదో తరగతి పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చిన, ఒక్క మార్కులో ఫెయిలైన విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈనెల 30వతేదీలోగా రుసుం చెల్లించాలని జిల్లా విద్యాధికారి (డీఈఓ) మీనాక్షి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులను సంప్రదించి, స్కూల్‌లాగిన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రుసుం ప్రధానోపాధ్యాయులకు మాత్రమే చెల్లించాలనీ, సీఎంఎఫ్ఎస్ చలానాలు, డీడీలు, బ్యాంకులో చెక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని ఆమె స్పష్టం చేశారు.

జిల్లాలో ఐదోరోజు నామినేషన్లు ఇలా..

మొత్తం నామినేషన్లు	28
ఎంపీ స్థానానికి	5
ఎమ్మెల్యే స్థానాలకు	23
పుట్టపర్తి	5
పెనుకొండ	5
మడకశిర	5
హిందూపురం	3
ధర్మవరం	3
కదిరి	2



నామినేషన్‌కు షేర్ ఆటోలో వెళ్తున్న సత్యకుమార్, పరిటాల శ్రీరామ్



ర్యాలీకి హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు



కేంద్రమంత్రి వీకేసింగ్, పరిటాల శ్రీరామ్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న సత్యకుమార్ యాదవ్

అట్టహాసంగా సత్యకుమార్ నామినేషన్

భారీగా తరలివచ్చిన జనం.. హాజరైన కేంద్రమంత్రి వీకే సింగ్, సినీనటుడు సాయికుమార్

ధర్మవరం, ఏప్రిల్ 23: బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ నామినేషన్ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది తరలిరావడంతో ధర్మవరం జనసంద్రమైంది. నామినేషన్‌కు ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి వీకే సింగ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, సినీనటుడు సాయికుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. తిక్కస్వామినగర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 11 గంటలకు ర్యాలీని ప్రారంభించారు. ప్రచార వాహనంపై సినీనటుడు సాయికుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దిమ్మెల సెంటర్, నేసేపేట, తేరుబజారు, అంజుమన్‌సర్కిల్, కాలేజ్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ వరకు 3 గంటలపాటు ర్యాలీ సాగింది. కన్యకాపరమేశ్వరి ఆలయం వద్దకు రాగానే వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వారిని ఆశీర్వదించారు. ముస్లింలు పెద్దసంఖ్యలో సత్యకుమార్ యాదవ్‌కు సంఘీభావం తెలపడం గమనార్హం.

షేర్ ఆటోలో నామినేషన్‌కు..

సత్యకుమార్ యాదవ్ నామినేషన్‌కు ఓపెన్‌టాప్ వాహనంపై బయల్దేరారు. భారీగా జనం తరలిరావడంతో రెండు కిలోమీటర్లు సాగడానికి 3 గంటలు పట్టింది. అనుకున్న ముహూర్త సమయం దాటిపోతోంది. అంజుమన్ సర్కిల్‌లోకి రాగానే వాహనంపై నుంచి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్‌రెడ్డి ఎవ్వరికీ తెలియకుండా కిందకుదిగి, షేర్ ఆటోలో వేరేమార్గం గుండా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. అలా అనుకున్న సమయానికి నామినేషన్ దాఖలు చేశారు. వారు షేర్ ఆటోలో వెళ్తుండడాన్ని గమనించిన పట్టణవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి

కేంద్రమంత్రి వీకేసింగ్



రాష్ట్రంలో అవినీతి, అసమర్థ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో సాగనంపాలి. సత్యకుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ధర్మవరానికి టెక్స్‌టైల్ పార్కు తీసుకొచ్చే సత్తా ఆయనలో ఉంది. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి అవినీతికి అంతులేకుండాపోతోంది. ఓటు ద్వారా ఆ అవినీతిపరుడికి బుద్ధి చెప్పాలి. కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడటం ఖాయం.

జగన్ పాలనకు అంతం పలుకుదాం

కూటమి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి

పుట్టపర్తిలో నామినేషన్ దాఖలు






గజమాలతో బీకే పార్థసారథిని సన్మానిస్తున్న కార్యకర్తలు, కలెక్టర్ అరుణ్‌బాబుకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న టీడీపీ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి

పుట్టపర్తి, ఏప్రిల్ 23: దుర్మార్గ పాలనతో వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిన జగన్ పాలనకు అంతం పలుకుదామని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత స్థానిక సత్యమ్మ దేవాలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో గణేష్ సర్కిల్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని, కలెక్టర్ అరుణ్‌బాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోయాయనీ, జగన్ ఓ నియంతలా పాలన చేశాడంటూ మండిపడ్డారు. కుల, మత, వర్గాలకతీతంగా అందరూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసీపీ అభ్యర్థి బళ్లారి నుంచి వలస వచ్చారని ఆమె ఎవరో, ఏమిటో ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం తెలియదన్నారు. తనను గెలిపిస్తే పర్యాటకంగా, రైల్వేపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజినప్ప, తెలుగు మహిళ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నేతలు పూల నాగరాజు, సామకోటి ఆదినారాయణ, గౌస్‌మోద్దీన్ పాల్గొన్నారు.

వైసీపీ నామినేషన్.. ప్రజలకు ఇరిటేషన్..!

మడకశిరలో విద్యుత్ సరఫరా బంద్.. ఉక్కపోతతో జనం విలవిల

మడకశిర రూరల్, ఏప్రిల్ 23: వైసీపీ నామినేషన్‌కు యంత్రాంగం ఓవరాక్షన్ తోడవడంతో ప్రజలకు చుక్కలు చూపించారు. పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ నేపథ్యంలో ఎక్కడ విద్యుత్ ప్రమాదం జరుగుతుందోనని మంగళవారం ఏకంగా 3.30 గంటల పాటు విద్యుత్ సరఫరా ఆపేశారు. ఎండలు మండిపోతుండడం, మిట్ట మధ్యాహ్నం కావడంతో జనం ఉక్కపోతతో విలవిల్లాడారు. వ్యాపారాల్లేక దుకాణదారులు ఇబ్బందులు పడ్డారు. వైసీపీ అభ్యర్థి మంగళవారం నామినేషన్ వేశారు. కార్యక్రమానికి గ్రామాల నుంచి ప్రజలు వస్తున్నారనీ, అవాంఛనీయ ఘటనలకు తావివ్వకూడదంటూ ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అప్రకటిత విద్యుత్ కోత విధించారు. మధ్యాహ్న సమయం కావడంతో పట్టణవాసులు ఉక్కపోతతో విలవిల్లాడారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి అవస్థలు వర్ణనాతీతం. ఓ ఇంట్లో చిన్నారి ఉక్కపోతతో అల్లాడుతుండడంతో ఇంటి బయట వరండాలో ఉంచి, విసనకర్రతో గాలివీచారు. ఎండలు అధికంగా ఉన్న తరుణంలో ఏకధాటిగా 3.30 గంటలు అప్రకటిత విద్యుత్ కోతలు విధించడంతో పట్టణ ప్రజలు, వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





ఇంట్లో ఉక్కపోతగా ఉండడంతో వరండాలో చిన్నారిని ఉంచి, గాలి విసురుతున్న మహిళ

వ్యాపారాల్లేవ్

విద్యుత్ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోత విధించడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డాం. వ్యాపారాల్లేక నష్టపోయాం.

- వెంకటేశ్ గుప్తా, మడకశిర



పోలీసుల ఆదేశాల మేరకే..

వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు గ్రామాల నుంచి పట్టణానికి జనం తరలిరావడంతో అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు విద్యుత్ సరఫరా నిలిపేయాలని ఆదేశించారు. ఆ మేరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపేశాం.

- మహేంద్ర, విద్యుత్ శాఖ ఏఈ



ప్రాంతం	పుట్టపర్తి	కదిరి	ధర్మవరం	హిందూపురం	పెనుకొండ
గరిష్ఠం కనిష్ఠం	41.0 26.0	39.0 25.0	41.0 26.0	39.0 24.0	38.0 25.0

నేడు సత్యసాయిబాబా ఆరాధనోత్సవాలు

ఏర్పాట్లు పూర్తి.. భారీగా తరలివచ్చిన భక్తులు

పుట్టపర్తి, ఏప్రిల్ 23: సత్యసాయిబాబా ఆరాధనోత్సవాలు బుధవారం నిర్వహించనున్నారు. ప్రశాంతినిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వేడుకల్లో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు విద్యార్థుల వేదపఠనంతో ఆరాధనోత్సవాలు ప్రారంభమవుతాయి. భక్తులకు నారాయణసేవ అందించడానికి హిల్‌వ్యూ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాదాపు 30వేలమంది భక్తులు కూర్చోడానికి వీలుగా షామియానాలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి సత్యసాయి విద్యార్థులు సాయికుల్వంత్ సభామండపంలో సాయిప్రేమ ఆరాధన పేరిట సంగీత కచేరి నిర్వహించారు. గంటపాటు మధురగానంతో భక్తులను అలరింపజేశారు. ఆరాధనోత్సవాల నేపథ్యంలో వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు ఇప్పటికే ప్రశాంతి నిలయం చేరుకున్నారు.



నారాయణ సేవకు ఏర్పాటు చేసిన షామియానాలు, స్టేడియంలో సిద్ధమైన వేదిక



పాటలు పాడుతున్న విద్యార్థులు

ఓటు వేయకపోతే చచ్చినట్లు లెక్క

గంగులప్ప, చెర్లోపల్లి, కదిరి మండలం



వెనుకటి కాలంలో ఓటు వేయకపోతే చచ్చినవారికింద లెక్క కట్టేవారు. ఎన్నికల రోజున ఎన్ని పనులున్నా, ఎంత దూరంలో ఉన్నా ఓటు మాత్రం కచ్చితంగా వేసేవాళ్లం. ఓటు వేయడం అనేది ఎంతో పవిత్రమైన బాధ్యతగా చెప్పుకునేవారం. డబ్బులు తీసుకుని ఓటు వేసే పద్ధతులు లేవు. కేవలం మనిషి మాట, మర్యాదను బట్టి బుద్ధిమంతులకు ఓటు వేసేవారం. ఇపుడు కాలం మొత్తం మారింది. ఓటుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి ఎన్నికల్లో నాటి విలువలు, మర్యాదలు కనుమరుగయ్యాయి.

- కదిరి అర్బన్

మంచోడు అయితే చాలనుకునేవాళ్లం

ఆంజనేయులు,తాటిచెర్ల, అనంతపురం రూరల్



అప్పటి ఎన్నికలకు, ఇప్పటికీ చాల తేడా ఉంది. ఇంత హంగు..ఆర్భాటాలు అప్పుడు ఉండేవి కావు. అప్పట్లో అభ్యర్థి నీతి, నిజాయతీ కలిగి మంచోడు అయితే చాలు అనుకునేవాళ్లం. ఊళ్లో వాళ్లంతా బజారు కట్ట వద్ద చర్చించుకుని ఫలాన వ్యక్తికి ఓటు వేయాలని నిర్ణయించేవారు. ఊళ్లోవాళ్లు దానికే కట్టుబడి ఉండేవాళ్లు. ఆ ప్రకారం ఓటు వేసేవాళ్లం. అదేరీతిలో నాయకులు జనాలకు విలువిచ్చేవారు. చెప్పిన పనులు చేయడానికి ప్రయత్నించేవారు. ఇప్పుడు రాజకీయం అంతా డబ్బుతోనే నడుస్తోంది. అప్పట్లో మంచి, మర్యాదలతోనే పనులు జరిగేవి.

- అనంతపురం రూరల్

ఒక్క నెలలోనైనా ఒకటిన పెన్షన్ ఇచ్చాడా?

అశ్వత్థ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు, శింగనమల మండలం



ఐదేండ్లలో ఒకటో తేదీన ఒక్కసారి కూడా పింఛన్ ఇవ్వలేదు. మళ్లీ వైసీపీకి ఎందుకు ఓటెయ్యాలి. తగ ఎన్నికల సమయంలో పెన్షన్ దారులకు ప్రభుత్వం నుంచి వచ్చే డీఏలు, పీఆర్సీలు ఇస్తామని, పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీకే ఇస్తామని, తన తండ్రి పాలన మరిచేలా పాలిస్తానని జగన్ హామీ ఇచ్చాడు. ముఖ్యమంత్రి కాగానే అవన్నీ మరచిపోయాడు. ప్రతి నెలా 5 నుంచి 10 తేదీలోనే పెన్షన్ జమ చేశాడు. పెన్షనర్లకు రావాల్సిన ఆరు డీఏలు, పీఆర్సీ ఇవ్వకుండా మోసం చేసిన వైసీపీకి ఎలా ఓటెయ్యాలి.

- శింగనమల

గ్రామ పెద్ద మాటకు కట్టుబడేవాళ్లం..



పుట్టరంగప్ప, రైతు, మడకశిర

అప్పట్లో ఎన్నికల హడావుడి ఇంతలా ఉండేది కాదు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు గ్రామానికి వచ్చినా ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగే వాళ్లుకాదు. గ్రామం లోని దేవాలయం లేక రావి చెట్టు వద్దకు పిలిచే వాళ్లు. గ్రామానికి పెద్దగా ఉండే వ్యక్తి సమక్షంలో ఓట్లు అడిగేవారు. తర్వాత గ్రామ పెద్ద ఏమి చెబితే దానికి కట్టుబడి ఓటు వేసేవాళ్లం. పోలింగ్ కేంద్రం దూరంగా ఉన్నా నడుచుకుని వెళ్లి ఓటు వేసే వాళ్లం. అప్పట్లో రెండు పార్టీలే ఉండేవి. మద్యం ప్రభావం ఉండేది కాదు. మద్యం తాగేవాళ్లు చాలా తక్కువ. మద్యం, డబ్బు పంచేవారు కాదు. కనీసం ఆకు వక్క ఇచ్చినా చాలామంది తీసుకునే వాళ్లుకాదు. నిజాయతీగా ఓటు వేసే వాళ్లు. కొంతమంది ముసలి వాళ్లకు మాత్రం కల్లు ఇచ్చే వారు.

- మడకశిర



తనకల్లులో పాడి పశువులు

- మూడేళ్లుగా అందని వైఎస్సార్ పశు బీమా
- పరిహారం కోసం పాడి రైతుల ఎదురు చూపు
- ప్రీమియం చెల్లింపు నిలిపేసిన జగన్ ప్రభుత్వం



పశువులకు చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

పాడి రైతులకు పంగనామాలు

కళ్యాణదుర్గం/తనకల్లు/బొమ్మనహాళ్, ఏప్రిల్ 23: పాడి రైతులను ఆదుకునేందుకు ప్రకటించిన వైఎస్సార్ పశు నష్ట పరిహారం పథకం నిర్వీర్యమైపోయింది. చనిపోయిన పశువులకు పరిహారం ఇస్తామని గొప్పలు చెప్పి, అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఏడాది పాటు పథకాన్ని అమలు చేసింది. ఆ తరువాత రద్దు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పశువుల బీమా కింద తక్షణ సాయం రూ.30 వేలు నుంచి రూ.50 వేల వరకు అందచేసేవారు. పశువైద్యాధికారులు వెంటనే సందర్శించి, వారంలోగా బీమా పరిహారం అందచేసేవారు. వైసీపీ ప్రభుత్వంలో పాడి రైతులకు పంగనామాలు పెట్టారు.

మూడేళ్లుగా బకాయిలు

- కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం రూరల్ మండలాల పరిధిలో వైఎస్సార్ పశునష్ట పరిహారం అందాల్సినవారు 3,050 మంది వరకు ఉన్నారని పశు వైద్యాధికారులు చెబుతున్నారు. పశు మరణాల గురించి పోర్టల్‌లో నమోదు చేశారు. వారికి రూ.4 కోట్లకు పైగా పరిహారం పెండింగ్‌లో ఉంది.
- కదిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పశువులు, గొర్రెలు, మేకలు, నష్టపోయిన వందలాదిమంది రైతులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మూడేళ్లుగా పరిహారం రావడంలేదని రైతులు వాపోతున్నారు. నంబులపూలకుంట మండల వ్యాప్తంగా 100 పశువులు, నల్లచెరువు 164, తనకల్లు 200, కదిరి రూరల్‌లో 428, గాండ్లపెంట 47 పశువులు చనిపోయాయి. వీరెవరికీ పరిహారం అందలేదు.

ఇదీ పథకం..

ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో పశువులు, జీవాలు (మేకలు, గొర్రెలు) మృతి చెందితే ఈ పథకం కింద ఆదుకోవాల్సి ఉంది. వైసీపీ ప్రభుత్వం 2019లో వైఎస్సార్ పశు నష్టపరిహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించారు. జెర్సీ, హెచ్ఎఫ్ పశువు మరణిస్తే రూ.30 వేలు, దేశవాళీ పశువు మృత్యువాత పడితే రూ.15 వేల పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. పథకం అమలుపై ప్రారంభం నుంచే నీలినీడలు కమ్ముకున్నాయి. పశువు మరణించిన వెంటనే పశువైద్యులు బీమా అధికారి సమక్షంలో పంచనామా చేయించి నివేదిక సమర్పించాలి. చనిపోయిన పశువులకు గుంత తీసి పూడ్చాలనే నిబంధన ఉంది. పోస్టుమార్టం చేయించి, గుంత తీసి పూడ్చేందుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు వెచ్చిస్తున్నారు.

అన్నీ రద్దు..

జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన గోకులం, మినీ గోకులం పథకాలను రద్దు చేసింది. వాటిని నిర్మించుకున్న పాడి రైతులకు బిల్లులు నిలిపివేసింది. టీడీపీ హయాంలో దాణామృతం రూ.3 ధరకే అందేది. వైసీపీఈఎప వచ్చాక రూ.6.50 చేశారు. సబ్సిడీపై గడ్డి ఇవ్వడం లేదు. పశుపోషకులు వరిగడ్డిపైనే ఆధారపడాల్సి వస్తోంది. వరిగడ్డి ట్రాక్టర్ రూ.4 వేల వరకు పలుకుతోంది. దీంతో కొనలేని పరిస్థితి నెలకొంది. ఎండాకాలం పాల దిగుబడి తగ్గడంతో ఆదాయం తగ్గుముఖం పట్టింది. వైసీపీ పాలకుల నుంచి ప్రోత్సాహం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.1.5 లక్షలు రావాలి



రెండేళ్ల క్రితం అనారోగ్యంతో నాకున్న 40 గొర్రెలు మరణించాయి. పోస్టుమార్టం నిర్వహించడానికి రూ. 5 వేలు పైగానే ఖర్చయింది. రూ. 1.50 లక్షలు బీమా పరిహారం రావాలి. ఇంతవరకు ఒక్క పైసా కూడా అందలేదు. ఇస్తారో లేదో కూడా తెలియడం లేదు.

- ముత్యాలు, అచ్చంపల్లి, కంబదూరు మండలం

పథకం రద్దయ్యింది

వైఎస్ఆర్ పశునష్టపరిహార పథకాన్ని మూడునెలల క్రితమే ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో బీమా పథకాన్ని తీసుకువచ్చింది. వైఎస్ఆర్ బీమా పథకంలోని క్లైయిమ్‌లను ప్రభుత్వం త్వరలోనే చెల్లిస్తుంది. కొత్త ప్రకారం రైతులే ప్రీమియం చెల్లించుకోవాలి.

- హరినాథ్‌రెడ్డి, పశువైద్యాధికారి, తనకల్లు మండలం



తనకల్లులో గొర్రెలు

పాడి రైతులను, చిన్నజీవాల కాపరులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వం పశువుల బీమా పథకాన్ని తీసుకు వచ్చింది. గొర్రెలు, మేకలు, పశువులు చనిపోతే బీమా మొత్తాన్ని నేరుగా రైతులకు అందించేవారు. అప్పట్లో ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించేది. వైసీపీ అధికారం చేపట్టిన వెంటనే బీమా పథకాన్ని వైఎస్సార్ పశునష్ట పరిహారం అని మార్చారు. తన తండ్రి పేరిట ప్రవేశపెట్టిన పథకాన్ని కూడా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అమలు చేయలేదు. రైతులు, పశువుల కాపర్లే ప్రీమియం మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోంది.

ఒక్క పైసా రాలేదు



పాలు విక్రయించి కుటుంబాన్ని పోషిస్తున్నా. రెండేళ్ల క్రితం పాడి ఆవు మృత్యువాత పడి రూ. 50 వేలు నష్టం వాటిల్లింది. దానికి పోస్టుమార్టం చేయించి పూడ్చడానికి రూ. 3 వేలు ఖర్చయింది. పశు సంవర్థక శాఖ అధికారులొచ్చి వివరాలు సేకరించారు. ఇప్పటి వరకు పశు నష్ట పరిహారం కింద ఒక్క పైసా రాలేదు. అధికారులను సంప్రదిస్తే సరైన సమాధానం లేదు.

- జ్యోతి, అచ్చంపల్లి, కంబదూరు మండలం

బీమా ఉన్నట్టా.. లేనట్టా..?



ఐదేళ్లైనా ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదు. పాడి ఆవు మృతితో రూ. 50 వేలు నష్టపోయాను. పశువైద్య సిబ్బంది అన్ని వివరాలు సేకరించినా ప్రయోజనం లేకుండా పోయింది. పశువులకు బీమా ఉన్నట్టా లేనట్టా అనేది తెలియడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల బీమా పరిహారం చెల్లించాలని కోరుతున్నాం.

- హుస్సేన్‌పీరా, రాళ్ల అనంతపురం, కంబదూరు మండలం

మూడేళ్లుగా...



మూడేళ్ల క్రితం రెండు పాడి ఆవులు మృతి చెందాయి. సంవత్సరం క్రితం మరో ఆవు మృతి చెందింది. మూడు పశువులు చనిపోవడంతో రూ.2.50 లక్షలు నష్టపోయాను. నష్టపరిహారం కోసం మూడేళ్లుగా ఎదురు చూస్తున్నా ఒక్కరూపాయి అందలేదు. ఎవరిని అడిగినా సమాధానం చెప్పడంలేదు. రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరికాదు.

- సంజీవరెడ్డి, మునగలవారిపల్లి, గాండ్లపెంట మండలం

ఆవులను అమ్మి...



వైసీపీ ప్రభుత్వం వచ్చాక పాడిపరిశ్రమకు ఎలాంటి ప్రోత్సాహం లేకుండా పోయింది. ఒక ఆవు చనిపోతే దానికి బీమా కూడా ఇవ్వలేదు. పాలకు గిట్టుబాటు ధర లేకుండా పోయింది. పశుపోషణకు దాణా కూడా అందించలేదు. పశువులకు మేత కొనలేక పాడి ఆవులన్నీ అమ్మి కుటుంబ జీవనం కోసం హోటల్ నడుపుకుంటున్నాను.

- కృష్ణ, ఉప్పరహాళ్ క్రాస్, బొమ్మనహాళ్ మండలం

కష్టంగా మారింది...



పశుపోషణ భారంగా మారింది. ట్రాక్టర్ గడ్డి రూ.4 వేల వరకు పలుకుతోంది. కొనడానికి ఇబ్బందులు పడుతున్నాం. గతంలో గడ్డి విత్తనాలు దొరికేవి. వాటితో పశుగ్రాస క్షేత్రాలు పెంచి పచ్చగడ్డి పశువులకు వినియోగించేవాళ్లం. ప్రస్తుతం ఇవేమీ లేవు. సబ్సిడీ కింద దాణా అందించకపోవడంతో గ్రాసం ఒక్కటే తింటూ పశువులు బక్కచిక్కిపోతున్నాయి.

- సాంబశివరావు, ఎల్‌బీనగర్, బొమ్మనహాళ్ మండలం

విలువలే ఆస్తిగా..

మూడుసార్లు ఎమ్మెల్యే, మంత్రిగా చేసినా పేదరికమే

ఎన్నికల్లో విరాళాలతోనే పోటీ

రాజకీయాల్లో విలక్షణ నాయకుడు గరుడమ్మగారి నాగిరెడ్డి



ధర్మవరం, ఏప్రిల్ 23: ధర్మవరం రాజకీయాలలో విలువలే ఆస్తిగా బతికిన ప్రజా నాయకుడు గరుడమ్మగారి నాగిరెడ్డి. చేతిలో పదవి ఉన్నా, అభిమానించే ముఖ్యమంత్రి అండదండలున్నా పైసా అవినీతికి తావివ్వని వ్యక్తిత్వం ఆయన సొంతం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, అనేక మంత్రి పదవులు అనుభవించినా ప్రజాసేవే పరమావధిగా పదవులకు వన్నె తెచ్చిన ప్రజానాయకుడు నాగిరెడ్డి. ఈయన 1983లో ఎన్టీఆర్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. ఈయన ఎన్నికల ప్రచారాలకు అభిమానులే చందాలు వేసుకుని వాహనాలు ఏర్పాటు చేయడంతోపాటు డబ్బులు అందజేసేవారని పెద్దలు చెబుతున్నారు. మంత్రిగా పనిచేసిన కాలంలో తుంపెర డీప్‌కట్ నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్ తవ్వించడంతోపాటు రామాపురం గ్రామం వద్ద అప్పట్లోనే రూ.2.5కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ కూడా ప్రారంభిం చారు. దీంతో నార్పల మండంలోని గంగనపల్లి, ముచ్చుకుంటపల్లి, తాడిమర్రి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, చిల్లకొండయ్యపల్లి, గుడ్డంపల్లి, పెద్దకోట్ల గ్రామాలు సస్యశ్యామలమయ్యాయి. ధర్మవరం నియోజకవర్గానికి జీవనాడిగా ఉన్న పీఏబీఆర్ కుడికాలువ పనులు కూడా నాగిరెడ్డి హయాంలోనే ప్రారంభించారు. ఈ కాలువ ధర్మవరంతోపాటు బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని పలు చెరువులకు నీరందించి రైతులకు నీటికొరతలేకుండా చేస్తోంది. ధర్మవరంలో ఎన్టీఆర్ గృహ పథకం కింద పేదలకు ఒక్కొక్కరికి నాలుగు సెంట్ల స్థలాన్ని పంపిణీచేశారు. గ్రామీణ ప్రాంతాలలో చేతిపంపులు, పాఠశాలలతో పాటు దాడితోట గ్రామ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. తాడిమర్రిలో ఉన్న సబ్‌స్టేషన్‌ను ఆధునికీకరించారు. కాగా నాగిరెడ్డి తాడిమర్రికి వస్తున్నారంటే ఆయనను చూడటానికి తండోపతండాలు వచ్చేవారని చెబుతుంటారు. చివరిసారిగా నాగిరెడ్డి 2004లో సీపీఐ తరపున ధర్మవరం ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత కాలంలో వైసీపీలో చేరారు. కరోనాతో 2021 మే 16న అనంతపురంలో మృతి చెందారు. సాధారణ సర్పంచులే లక్షల రూపాయలు పోగేసుకుంటున్న ఈ కాలంలో నాగిరెడ్డి మాత్రం మంత్రిగా పని చేసినా పైసా సంపాదించుకోకుండా చివరి దశలో పెద్దలు సంపాదించిన భూములు అమ్ముకుంటూ ఆర్థిక ఇబ్బందులతో జీవించాల్సి వచ్చింది.

ఎవరిని నమ్మేది..?

ప్రధాన పార్టీల్లో కోవర్టుల గుబులు

కండువాలు మారుస్తున్న కొందరు నేతలపై అనుమానాలు

పార్టీలు మారుతున్నా కొనసాగుతున్న పాత బంధాలు

హిందూపురం, ఏప్రిల్ 23: ఇది ఎన్నికల కాలం. మరో 18 రోజులు గడిస్తే పోలింగ్. ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని కొనసాగిస్తూనే పార్టీలో పలువురిని చేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీల అభ్యర్థులకు కోవర్టుల భయం పట్టుకుంది. మనోడేలే అని రాజకీయ ఎత్తులు, పై ఎత్తుల గురించి మాట్లాడితే క్షణాల్లో వాటిని ప్రత్యర్థులకు చేరవేస్తున్నారు. ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీల్లోను ప్రస్తుతం ఇదే నడుస్తోంది. అయితే ప్రధాన పార్టీల నాయకులు ముందు వరుసలో ఉంటారు. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన విషయాలను కూడా తన పక్కన ఎవరున్నారులే అని గమనించకుండా బయటికి పొక్కితే వాటిని క్యాచ్ చేసుకొని క్యాష్ చేసుకుంటున్నట్లు సమాచారం. ఎన్నో ఏళ్ల నుంచి నమ్మిన బంటులా ఉంటున్న అత్యంత సన్నిహితులను సైతం నమ్మలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సందర్భంగా జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు కోవర్టుల భయం పట్టుకుంది. తమ బలంతో పాటు బలహీనతలు ప్రత్యర్థులకు చేరుతున్నాయనే అనుమానంతో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రత్యర్థి పార్టీ నేతలను తమ పార్టీలోకి లాక్కోవడంతో పాటు తమ పార్టీలో నేతలు ప్రత్యర్థి గూటికి చేరకుండా చూసుకోవడం కత్తిమీద సాములా మారింది. ఎంత జాగ్రత్త పడినా రాత్రి అనుకున్న విషయాలు తెల్లారేలోగా పక్క పార్టీలకు చేరుతున్నాయి. అభ్యర్థుల ప్రచార రంగంలో ఏరోజుకు ఆరోజు షెడ్యూల్ మార్చుకుంటూ వెళుతున్నారు. ఇటీవల ఒక ప్రధాన పార్టీకి చెందిన నాయకులు అభ్యర్థితో కలిసి ఆ పార్టీ ముఖ్యనేత వద్ద కోవర్టు విషయంపై ఫిర్యాదు చేశారు. ఆ నేతలు ఇక్కడ ఉంటే తమకు ఇబ్బంది ఉంటుందని మొరపెట్టుకున్నారు. మరో నియోజకవర్గంలో కూడా రెండు పార్టీల అభ్యర్థులు ఆయా పార్టీల అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. గోప్యంగా ఉంచుకున్న విషయాలను ప్రత్యర్థి వర్గాలకు చేరుతున్నాయని, ఇలా అయితే తాము పనిచేయలేమని ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఒక నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ఓ మండల నాయకుడితో ఇదే విషయంపై ఘాటుగా హెచ్చరించిన విషయం చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా గతంలో తమకు పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేసిన వ్యక్తులు ప్రత్యర్థి పార్టీల నేతలతో సఖ్యతగా మెలగడం, పార్టీ మారిన వ్యక్తులతో కోవర్టులుగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో తమ వద్ద అనుచరులుగా, డ్రైవర్లుగా పనిచేసి పక్క పార్టీకి తమ విషయాలు చేరవేస్తూ వెన్నుపోటు పొడుస్తున్నారని కొంత మంది లోలోపల మదనపడుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఓ పార్టీకి సంబంధించిన ఓ ఘటన చోటుచేసుకుంది. అది ఎవరికీ తెలియని విషయం. కానీ అది అవతలి వారికి క్షణాల్లో చేరడంతో ఆ పార్టీ ముఖ్యనేతలకు రాత్రంతా నిద్ర లేకుండా చేసింది. పార్టీలో కోవర్టులు ఏ రూపంలో ఉంటారనేది ఎవరికీ అర్థం కానప్పటికీ ప్రధానంగా కొందరి నేతలను అనుమానిస్తున్నారు. ఒక పార్టీ నుంచి మరోపార్టీ గూటికి చేరుతున్న నేతల విషయంలో కూడా కొందరు అభ్యర్థులు జంకుతున్నారు. పార్టీలో ఉంటూ అభ్యర్థులపై అసమ్మతి గళం వినిపిస్తూ వస్తున్న నేతలను సైతం అనుమానిస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుతం అభ్యర్థులు ఎవరిని నమ్మేది అనే ఆలోచనలో పడ్డారు.



పోస్టల్ బ్యాలెట్ వినియోగం ఇలా..



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23: ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోలింగ్ రోజు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదు కాబటి వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోలింగ్ కంటే ముందే తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకుంటారు. ఇందుకోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో 850 మం ది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఎవరు అర్హులంటే..

ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవో (అదర్ పోలింగ్ ఆఫీసర్స్), ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్, అకౌంటింగ్, సెక్టోరల్ అధికారులు, బీఎల్వోలు, పోలీసు, అత్యవసర సేవల సిబ్బంది తదితరులంతా ఈ పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు అర్హులు. వీరికి ఆయా విభాగాల హెడ్‌ల ద్వారా ఫారమ్ 12 దరఖాస్తులు ఇస్తారు. దీనిని పూర్తిచేసి సంబంధిత ఏఆర్‌వోకు పంపించాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆ ఉద్యోగికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఒక ప్రాంతంలో ఓటు ఉండి వేరే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వారికి సొంత ఊరిలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. పోస్టల్ బ్యాలెట్ కోసం ఉద్యోగులకు ప్రత్యేకంగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడకు వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఈ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఉంది.

ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగం

గతంలో ఎన్నికల విధుల్లో వుండే అధికారులు, సిబ్బందికి బ్యాలెట్ పేపర్‌ను ఇంటికి పంపేవారు. అక్కడ ఓటు పూర్తి చేసి కవర్‌లో పెట్టి సంబంధిత అధికారికి ఇచ్చేవారు. అయితే కొన్ని చోట్ల ఇది దుర్వినియోగం అవుతుండటంతో కొత్త నిబంధన 18ఏ తెచ్చారు. దీని ప్రకారం ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే వారికి బ్యాలెట్ ఇస్తారు. దీనిని ఇంటికి తీసుకువెళ్లేందుకు అనుమతించరు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. ఆ తరువాత ఆ బ్యాలెట్ పేపర్‌ను, ప్రమాణ పత్రాన్ని జతచేసి కవర్‌లో పెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెట్టెలో వేయాలి. పోస్టల్ బ్యాలెట్ వినియోగం మే 4, 5, 6 తేదీల్లో జరగనుంది. ఏ తేదీన, ఏ విభాగం అధికారులు ఓటు వేయాలో ఉన్నతాధికారులు తెలియజేస్తారు. ఆసమయంలో ఆయా అధికారులు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. ఈపోస్టల్ బ్యాలెట్‌ను ఈవీఎంలతో పాటు లెక్కిస్తారు.

దశాబ్దాల ఘన చరిత

రాజకీయ చైతన్యం కలిగిన గోరంట్ల

పలుమార్లు విభజితమైన నియోజకవర్గం

చివరకు కనుమరుగై పెనుకొండలో కలిసిన వైనం



వెంకటరమణప్ప (ఫైల్)



నిమ్మల కిష్టప్ప

గోరంట్ల, ఏప్రిల్ 23: దశాబ్దాల రాజకీయ చైతన్యం గోరంట్ల ప్రాంతం సొంతం. గోరంట్ల అసెంబ్లీ ఏర్పాటు కాక ముందు హిందూపురం అసెంబ్లీ పరిధిలో ఉండేది. అయితే 1952 ఎన్నికల్లోనే మండలంలోని పులేరు గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి హిందూపురం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీన్నిబట్టే గోరంట్ల ప్రాంత రాజకీయ చైతన్యాన్ని అర్థం చేసుకోవచ్చు. గోరంట్ల, చిలమత్తూరు, ఓడీసీ, అమడగూరు మండలాలతో 1957లో గోరంట్ల నియోజకవర్గంగా ఏర్పడింది. ఆ ఎన్నికల్లో వెంకటరమణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పూల వెంకటరమణప్ప గెలుపొందారు. ఆయన కాలంలోనే గోరంట్ల పట్టణానికి విద్యుత్ సరఫరా, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు జరిగాయి. గోరంట్ల తొలి ఎమ్మెల్యే పూల వెంకటరమణప్ప 2005 డిసెంబరు 1న ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు. అప్పట్లో తన ఎన్నికలకు 6,300 ఖర్చు అయ్యిందన్నారు. తన గెలుపు కోసం స్నేహితులే స్వచ్ఛందంగా ఖర్చులు పెట్టుకుని ప్రచారం చేసినట్లు తెలిపారు. 1962లో చిలమత్తూరు మండలంలోని సోమగట్టకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి బీవీ బయప్పరెడ్డి ఎమ్మెల్యేగా గెలించారు. అనంతరం గోరంట్ల, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం, చిలమత్తూరులోని 7 పంచాయతీలతో కూడి గోరంట్ల నియోజకవర్గం ఏర్పడింది. గోరంట్ల మండలంనుంచి ప్రాతినిధ్యం వహించేవారు లేక బుక్కపట్నం మండలవాసులే గోరంట్ల ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. టీడీపీ ఆవిర్భావం తరువాత గోరంట్లకు చెందిన నిమ్మల కిష్టప్పకు అవకాశం లభించింది. 1995లో జరిగిన గోరంట్ల ఉప ఎన్నికల్లో నిమ్మల కిష్టప్ప ఘన విజయం సాధించారు. 1999లో కూడా నిమ్మల క్రిష్టప్ప గెలుపొంది రెండు మార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2004 ఎన్నికల్లో నిమ్మల కిష్టప్ప ఓటమిని చవిచూశారు. అనంతరం 2009- 19 మధ్య కాలంలో హిందూపురం ఎంపీగా నిమ్మల పని చేశారు. 2014లో నియోజకవర్గాల పునర్విభజన కారణంగా గోరంట్ల నియోజకవర్గం కనుమరుగైంది. గోరంట్ల మండలాన్ని పెనుకొండ నియోజకవర్గంలో కలిపారు.

ఎట్లయినా గాని..

నామినేషన్‌కు భారీ జన సమీకరణ చేయండి
ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇస్తాం
వైసీపీ గెలిచాక మరింత నగదు నజరానా
వలంటీర్లకు ఎమ్మెల్యే తోపుదుర్తి బంపర్ ఆఫర్
నగర శివారులో రహస్య సమావేశం

రాప్తాడు, ఏప్రిల్ 23: ఎన్నికల్లో గెలుపు కోసం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వలంటీర్లకు నగదు ఎర వేస్తున్నారు. తన నామినేషన్‌కు ఎట్లైనా గాని భారీగా జనసమీకరణ చేయాలని ఇప్పటికే వలంటీర్లకు డబ్బుతో ఎరవేశారు. ఒక్కో వలంటీరుకు ప్రస్తుతం కొంత డబ్బు ఇచ్చి నామినేషన్‌కు జన సమీకరణ చేసి, ఎన్నికల ప్రచారం చేయించి గెలిచాక మరోసారి నగదు బహుమతి ఇస్తానని బంపర్ ఆఫర్ ఇచ్చాడు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనంతపురం నగర శివారు బెంగళూరు జాతీయరహదారి పక్కన గల ఓ ఫంక్షన్‌హాలులో మంగళవారం రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల వలంటీర్లు దాదాపు 800 మంది, ఆయా మండలాల కొందరు వైసీపీ నాయకులు, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల వైసీపీ నాయకు లతో రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కో వలంటీరుకు ప్రస్తుతం రూ. 5 వేలు ఇస్తాం. ఆ మొత్తం ఈరోజే బ్యాంకు ఖాతా లేదా స్థానిక నాయకుల ద్వారా మీకు అందజేస్తాం. బుధవారం జరిగే నామినేషన్‌కు భారీగా జనాన్ని పిలుచుకురండి. రాజీనామా చేసి ఎన్నికల ప్రచారం చేయండి. మీ 50 కుటుంబాల ప్రజల వద్దకు వెళ్లి మళ్లీ వైసీపీకే ఓటు వేయాలని చెప్పండి అని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత మరోసారి మీకు నగదు బహుమతి అందిస్తా అని వలంటీర్లకు హామీ ఇచ్చాడు. కాగా గత నెల (మార్చి 16)న ఎన్నికల కోడ్ వెలువడటానికి గంట ముందు కూడా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వలంటీర్లతో రహస్యంగా సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే.

గెలిపించండి.. మళ్లీ మీరే కౌన్సిలర్

సమన్వయకర్త భర్త బంపరాఫర్
నేడు జనం తరలింపునకు మల్లగుల్లాలు



హిందూపురం, ఏప్రిల్ 23: నియోజకవర్గంలో వైసీపీకి కొత్తకష్టం వచ్చిపడింది. అదే జన సమీకరణ. టీడీపీ కార్యక్రమాలకు భారీ ఎత్తున జనం వస్తుండడం, వైసీపీ మద్యం, డబ్బు పంచుతున్నా.. ఎవరూ రాకపోవడం ఆ పార్టీలో కలవరం రేపుతోంది. దీంతో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి కొత్త ఎత్తు వేశాడు. మున్సిపల్ కౌన్సిలందరికీ బంపరాఫర్ ప్రకటించాడు. 'ఎమ్మెల్యేగా దీపికను గెలిపించుకుంటే.. మిమ్ములను మళ్లీ కౌన్సిలర్లుగా ఏకగ్రీవంగా గెలిపించుకుంటా'నని కొత్త ప్రతిపాదన తెచ్చారు. వైసీపీ అభ్యర్థి దీపిక నామినేషన్‌కు బుధవారం జనం తరలించేందుకు ముఖ్య నాయకులు, కౌన్సిలర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపిక భర్త వేణురెడ్డి.. కౌన్సిలర్లతో అంతర్గత సమావేశంలో మాట్లాడుతూ.. నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జనాన్ని తీసుకురావాలని హుకుం జారీ చేశారు. తమను గెలిపించుకుంటే ఏది అడిగినా చేస్తాననీ, మున్సిపల్ ఎన్నికల్లో రూపాయి ఖర్చు పెట్టనీయకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చేసుకునే బాధ్యత తనదంటూ ఉచిత ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. టీడీపీ నాయకులను బెదిరించైనా పోటీలో లేకుండా చేస్తానన్నారట. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ఈనెల 19న నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో 20వేలమందికిపైగా పాల్గొన్నారు. ఈ ర్యాలీని చూసిన జనం ఇక టీడీపీకి హిందూపురంలో తిరుగులేదని చర్చించుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగా జనాన్ని రప్పించాలన్న ఆలోచనలో వైసీపీ నాయకులు ఉన్నారు. ఆ మేరకు నాయకులకు ఆదేశాలు ఇచ్చారు. గతంలో వైసీపీ నిర్వహించిన సమావేశాలకు డబ్బు, మద్యం, విచ్చలవిడిగా పంచినా.. జనం రాలేదు. ఈ నేపథ్యంలో నామినేషన్‌కు అధిక సంఖ్యలో తరలించాలని హుకుం జారీ చేయడంతో వైసీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. తెలుగుదేశం పార్టీకి వచ్చిన జనం వైసీపీకి రాకపోవచ్చని ఆ పార్టీలో చర్చ సాగుతోంది. ఏదిఏమైనా వైసీపీ కౌన్సిలర్లకు ఉచిత బంపర్ ఆఫర్ ప్రకటించడంతో ఆ వార్డుల్లో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశిస్తున్న వారు డీలాపడ్డారు.

జన చైతనం

ఆంధ్రజ్యోతి

5

అనంతపురం
శ్రీసత్యసాయి

బుధవారం 24 ఏప్రిల్ 2024



కావలి శ్రీనివాసులు నామినేషన్‌ను అందిస్తున్న వైసీపీ నాయకులు రామాంజనేయులు, శ్యాంసుందర్‌రెడ్డి, ఆంజనేయులు

వైసీపీ చీప్ ట్రిక్స్

శ్రీనివాసులు పేరుతో నామినేషన్లు
కాలవను దెబ్బకొట్టేందుకేనని సంబరాలు



నామినేషన్‌ను అందిస్తున్న కురుబ శ్రీనివాసులుతో పాటు మెట్టు గోవిందరెడ్డి సహాయకుడు బసవరాజు

రాయదుర్గం, ఏప్రిల్ 23: తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాలవ శ్రీనివాసులును దెబ్బతీసేందుకు వైసీపీ చీప్ ట్రిక్స్ మొదలు పెట్టినట్లు చర్చ జోరుగా సాగుతోంది. మంగళవారం నామినేషన్ల దాఖలు వ్యవహారంలో కాలవ శ్రీనివాసులు పేరు కలిగిన కొందరితో నామినేషన్ దాఖలు చేయించినట్లు తెలిసింది. రాయదుర్గం మండలంలోని బీఎన్ హళ్లికి చెందిన శ్రీనివాసులు కావలి, కణేకల్లు మండలం యర్రగుంటకు చెందిన కురుబ శ్రీనివాసులు, రాయదుర్గం మండలం కాశీపురానికి చెందిన కావలి శ్రీనివాసులుతో నామినేషన్‌లు దాఖలు చేయించారు. వైసీపీ నాయకులు దగ్గరుండి ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్‌లు వేయించడంతో వైసీపీ చీప్ ట్రిక్స్ బయటపడ్డాయి. ఈవీఎంలపై శ్రీనివాసులు అనే వ్యక్తుల పేర్లు ఎక్కువగా కనిపిస్తే ఓటర్లు తికమక పడి కాలవ శ్రీనివాసులుకు వేయాల్సిన ఓట్లను మరో శ్రీనివాసులుకు వేస్తారనే భావనతో ఆ పేరుగల వ్యక్తులతో నామినేషన్లు వేయించినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీని ఎదుర్కోలేక అడ్డదారులు వెదుకుతు న్నారని ఆ పార్టీ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికే ముగ్గురు వ్యక్తులతో నామినేషన్లు వేయించడంతో టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులకు పడే ఓట్లు చీల్చగలమని వైసీపీ నాయకులు సంబరపడుతున్నట్లు సమాచారం.

హోం ఓటింగ్‌కు రాం.. రాం..

- 35,925 మందికి గాను 1304 మందే దరఖాస్తు
- ఎన్నికల సిబ్బంది పోస్టల్‌బ్యాలెట్‌కు సగం మందే..
- 23,900 మందికిగాను 11,470 దరఖాస్తులు
- హోం ఓటింగ్‌కు ముగిసిన గడువు
- ఎన్నికల సిబ్బందికి 28వరకు అవకాశం

అనంతపురం టౌన్, ఏప్రిల్ 23: నడవలేని స్థితిలో ఉన్న 85 ఏళ్ల పైబడిన వయోవృద్ధులతో పాటు దివ్యాంగులకు ఈసారి ఇంటివద్దే ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఓటుశాతం పెంచడమే లక్ష్యంగా కమిషన్ ఈ నిర్ణయం తీసుకున్నా జిల్లాలో ఆ మేరకు స్పందన కనిపించలేదు. జిల్లా వ్యాప్తంగా హోం ఓటింగ్‌కు 35,925 మంది అర్హులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నా ముందుకు రాలేదు. వయోవృద్ధులు 9,828 మందికి గాను కేవలం 611 మంది, దివ్యాంగులు 26,097మందికి గాను 693 మంది మాత్రమే హోం ఓటింగ్ వేయడానికి ఫారం-12డీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ లెక్కన వృద్ధులు, దివ్యాంగులు కలిపి 1303 మంది మాత్రమే తొలిసారి హోంఓటింగ్‌కు ఆసక్తి చూపించారు. రాయదుర్గం నియోజకవర్గంలో వయోవృద్ధులు 76 మంది, దివ్యాంగులు 134 మంది, ఉరవకొండ నియోజకవర్గంలో వృద్ధులు 41మంది, దివ్యాంగులు 42 మంది, గుంతకల్లులో వృద్ధులు 133 మంది, దివ్యాంగులు 143 మంది, తాడిపత్రిలో 1071 మంది వృద్ధులకు 27మంది, 4148 మంది దివ్యాంగులకుగాను 26మంది, శింగనమల నియోజకవర్గంలో 1236 మంది వృద్ధులకు గాను 147 మంది, 1758 మంది దివ్యాంగులకు గాను 56 మంది, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 842 మంది వృద్ధులకు గాను 51 మంది, 3094 మంది దివ్యాంగులకు గాను 70 మంది, రాప్తాడు నియోజకవర్గంలో 1137 మంది వృద్ధులకు 83 మంది, 4128 మంది దివ్యాంగులుకుగాను 130మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఈ లెక్కలు చూస్తుంటే హోం ఓటింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారా.. కాక పోతే అధికారులు పూర్తిగా అలసత్వం వహించారా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పోస్టల్ బ్యాలెట్లకు సగం మందే దరఖాస్తు

ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం సగం మందే పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు చెబుతున్న మేరకు జిల్లాలో 23,900 మంది ఎన్నికల విధుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. వీరందరు పోస్టల్‌బ్యాలెట్ ద్వారానే తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా పోస్టల్ బ్యాలెట్ల కోసం ఇప్పటి వరకు 11,470 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో రాయదుర్గం నియోజకవర్గంలో 2,639 మందికి గాను 1723 మంది, ఉరవకొండ నియోజకవర్గంలో 3047 మందికి గాను 1136మంది, గుంతకల్లు నియోజకవర్గంలో 3397మందికి గాను 1662మంది, తాడిపత్రి నియోకవర్గంలో 2570 మందికి గాను 1028 మంది, అనంతపురంఅర్బన్ నియోజకవర్గంలో 3,240 మందికి గాను 2,942 మంది, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 2567మందికి గాను 1294మంది, రాప్తాడు నియోజకవర్గంలో 2800మందికి గాను 716 మంది మాత్రమే ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఈనెల 28 వరకు పోస్టల్ బ్యాలెట్‌కు దరకాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 23: ఎన్నికల నేపథ్యంలో ఫిర్యాదులు స్వీకరించడం, సమాచారంను తెలుసుకోవడం కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. ఎక్కడ ఏమి జరిగినా ఫోన్ చేసి కంట్రోల్‌రూంకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 18004258802, 08554-234122, 1800428803, 08554-239822, 18004258803, 08554-231722, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా రాయదుర్గం 8495252001, ఉరవకొండ 8496357846, గుంతకల్లు 85522 23355, తాడిపత్రి 96423 38578, శింగనమల 8919003100, అనంతపురం అర్బన్ 08554 230139, కళ్యాణదుర్గం 08497-220422, రాప్తాడు 85542 91001 నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. ఈకంట్రోల్ రూమ్ నెంబర్లు 24 గంటలపాటు అందుబాటులో ఉంటాయని ఎవరైనా ఫిర్యాదులు చేయవచ్చని, వాటిని వెంటనే పరిశీలింపజేసి పరిష్కరిస్తామని కలెక్టరు వినోద్ కుమార్ తెలిపారు.

రాయలు ఏలిన దుర్గం

నియోజకవర్గ చరిత్ర

- వ్యవసాయం, పరిశ్రమలతో ఉపాధి
- గార్మెంట్స్ తయారీలో ప్రత్యేకత
- ఓబుళాపురం గనులతో గుర్తింపు
- మహిళా ఓటర్లే అధికం



ఒకప్పుడు పాలెగాళ్లు పాలించిన రాయదుర్గం నియోజకవర్గం విభిన్నమైన సంస్కృతులు, ఆచారాల మేళవింపుగా ఉంటుంది. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉండడంతో తెలుగు, కన్నడ సంప్రదాయాలు కొనసాగుతున్నాయి. ఒక ప్రాంతంలో గార్మెంట్స్ పరిశ్రమ, వ్యవసాయంతో ఉపాధి లభిస్తుండగా.. మరోవైపు ఇసుక మేటలు కప్పేసి కరువు తాండవిస్తుంటుంది. ఇంకోవైపు ఓబుళాపురం గనులతో జాతీయ గుర్తింపు వచ్చింది. భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల మళ్లింపు, హంద్రీనీవా ద్వారా 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం, ఎడారి నివారణ, హెచ్చెల్సీ ఆధునికీకరణ వంటి సమస్యలు ఎన్నికల హామీలుగానే మిగిలిపోతున్నాయి.

రాయదుర్గం, ఏప్రిల్ 23: పూర్వం పాలెగాళ్లు రాయదుర్గం కోటను పాలించేవారు. పాలెగాళ్లపై యుద్ధం చేసిన విజయనగర రాజులు వారిని ఓడించి విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగంగా చేసుకున్నారు. వారి సామ్రాజ్యంలో తిమ్మరుసు తమ్ముడు గోవిందరాయ మాత్యుడిని సామంతరాజుగా నియమించారు. అనంతరం టిప్పుసుల్తాన్ దండయాత్ర చేసి దుర్గంను ఆక్రమించాడు. టిప్పు సుల్తాన్, బ్రిటిష్ వారితో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో రాయదుర్గాన్ని దత్త మండలంగా చేర్చారు. భాషా ప్రాతిపదికన ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు అనంతపురం జిల్లాలో చేర్చి రాయదుర్గంను నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. గుమ్మఘట్ట మండలం భైరవానితిప్ప డ్యాం, కణేకల్లులోని చిక్కణ్ణేశ్వర చెరువులు సాగునీరు అందిస్తున్నాయి. బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో తుంగభద్ర ఎగువకాలువ కింద వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. వేదావతి హగరి నది ఒడ్డును ఇసుకమేటలు విస్తరించివున్నాయి. డి.హీరేహాళ్ మండలంలో ఓబుళాపురం, సిద్ధాపురం, మలపనగుడి గ్రామాల్లో ఇనుప కొండలు విస్తరించి వున్నాయి. స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు ఏడు దాకా వున్నాయి. రాయదుర్గంలో గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువే. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలు ఉన్నాయి. వీరాపురం వద్ద ఐదు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ కేంద్రం నియోజకవర్గంలో ప్రముఖంగా వున్నాయి. రాయదుర్గంలో ఇటీవల రైల్వే జంక్షన్‌ను కూడా అభివృద్ధి చేశారు. అభివృద్ధిలో చివరి స్థానంలో ఉంది. గతంలో ఏ శాసనసభ్యుడు చేయని రీతిలో టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు ప్రత్యేక ముద్ర పడే విధంగా శాశ్వతమైన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

రాజకీయ చరిత్ర

కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో వుండి కన్నడ సంస్కృతి, సంప్రదాయాలకు అలవాటు పడ్డ రాయదుర్గం నియోజకవర్గ ఓటర్ల నాడి అంతుచిక్కనిది. 1952లో ఏర్పడిన రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. 1953 వరకు బళ్లారి జిల్లాలో వున్న రాయదుర్గం తాలూకా ఆంధ్రరాష్ట్ర అవతరణతో అనంతపురం జిల్లాలో చేరింది. కాంగ్రెస్ పార్టీకి ఆది నుంచి కంచుకోటగా వుంటున్న ఈ నియోజకవర్గంలో 1967లో జె. తిప్పేస్వామి, 1983లో పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగి గెలిచి రికార్డు సృష్టించారు. 1952లో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో జి. నాగభూషణం కాంగ్రెస్ నుంచి గెలిచారు. 1983లో స్వతంత్రంగా గెలిచిన పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి 1989, 1999లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 17 సార్లు ఎన్నికల్లు జరిగితే అందులో పది సార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. నియోజకవర్గంలో రాయదుర్గం, కణేకల్లు, బొమ్మనహాళ్, డి.హిరేహాళ్, గుమ్మఘట్ట మండలాలు ఉన్నాయి.

జీన్స్ పరిశ్రమ జీవనాధారం

రాయదుర్గం నియోజకవర్గంలో జీన్స్ పరిశ్రమపై ఆధారపడి 20 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గతంలో చేనేత వృత్తిని నమ్ముకుని మగ్గాలు వేసుకుని చీరలను తయారు చేసేవారు. క్రమేపీ మారుతున్న కొద్ది జీన్స్ వైపు మళ్లి ప్యాంట్ల తయారీనే ప్రధాన వృత్తిగా మార్చుకున్నారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. కరోనా సమయంలో జీన్స్ పరిశ్రమ కుప్పకూలిపోతే ప్రత్యామ్నాయంగా సర్జికల్ మాస్కులను తయారు చేసి ఉపాధి పొందారు.



నాగభూషణం

యోధుడు గు రుమాళ్ నాగభూషణం విజయం సాధించారు. వృత్తిరీత్యా న్యాయవాదిగా వున్న ఆయన స్వాతంత్య్రం కోసం పోరాడి కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇండలిగ్ జైలులో ఆరు నెలలు జైలు జీవితాన్ని గడిపారు. రాయదుర్గం పట్టణానికి చెందిన ఆయన హరిజనుల ఆలయ ప్రవేశం కోసం ఉద్యమాన్ని నిర్వహించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కొద్ది రోజుల అనంతరం బళ్లారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. స్వాతంత్య్రం సిద్ధించి 75 ఏళ్లు కావడంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురుమాళ్ నాగభూషణం పేరుతో ఫిలాటికల్ పోస్టల్ కవర్‌ను విడుదల చేసింది.


ప్రభావిత ఓటరు వర్గాలు

రాయదుర్గం నియోజకవర్గంలో అత్యధికంగా వాల్మీకులు వున్నారు. ఆ తర్వాతి స్థానంలో ఎస్సీలు, ముస్లింలు, కురుబ, యాదవులు ఉన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల ఓటర్ల తీర్పు ఎలా ఉన్నా రాయదుర్గం పట్టణంలోని ఓటర్ల తీర్పే ప్రతి ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుపై ప్రభావం చూపుతోంది. ఇప్పటి వరకు గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులంతా రాయదుర్గం పట్టణంలో వచ్చిన మెజార్టీ కారణంగా గెలిచిన వారే. రాయదుర్గం పట్టణంలో చేనేత వర్గం, ముస్లింల ప్రభావం గెలుపోటములను నిర్దేశిస్తుంది.

40 కోట్లతో చేపట్టిన బీసీ గురుకుల పాఠశాల నిర్మాణం, బాలికల జూనియర్ కళాశాల పక్కాభవనం, టెక్స్‌టైల్స్ పార్కులో యూనిట్ల ఏర్పాటు, సీఎఫ్‌సీ సెంటర్ ప్రారంభంతో నిరుద్యోగ యువతకు శిక్షణ, రాయదుర్గం పట్టణంలో పుట్టపృతోట డిస్పోజల్ డ్రైన్ నిర్మాణం లాంటి పనులు జరగాల్సి వున్నాయి. అదేవిధంగ కణేకల్లులో డిగ్రీ కళాశాల నిర్మించాల్సి వుంది.

ప్రముఖ ప్రదేశాలు

బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజనేయ స్వామి దేవస్థానం, డి.హీరేహాళ్ మండలంలోని మురడీ ఆంజనేయస్వామి దేవస్థానాలు ప్రముఖమైనవి. రాయదుర్గం పట్టణంలో వున్న దశభుజగణపతి దేవాలయానికి ప్రత్యేకత వుంది. రాయదుర్గం కొండపై ఉన్న కోట, పట్టాభిరామస్వామి దేవాలయం, మాధవరాయ స్వామి దేవాలయాలు, సిద్ధుల కొండపై ఉన్న జైనుల విశ్వవిద్యాలయం ప్రముఖమైనవి. డి. హీరేహాళ్ మండలంలోని గవిసిద్దేశ్వర దేవాలయం ప్రత్యేకత ఉంది. రాయదుర్గం మండలంలోని చదం గ్రామం వద్ద గల పశుపతినాథుని దేవాలయం, రాయదుర్గం పట్టణంలోని పాదరస లింగం కూడా దేశంలో ప్రఖ్యాతి గాంచింది. జీన్స్ ప్యాంట్లు తయారు చేసే టెక్స్‌టైల్ పార్కు, కణేకల్లులో వరి వంగడాలు అందించే ఉత్పత్తి కేంద్రం బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో విస్తరించిన ఎడారి ఇసుక మేటలు, గుమ్మఘట్ట మండలంలోని బీటీ ప్రాజెక్టు పర్యటక కేంద్రాలుగా చెప్పుకోవచ్చు.



ప్రధాన సమస్యలు



నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు కొన్ని ఏళ్లు పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి. భైరవాన్ తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల మళ్లింపు. హంద్రీనీవా 34,36వ ప్యాకేజీ ద్వారా 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం, బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లులో రిజర్వాయర్ నిర్మాణం, ఎడారి నివారణ కోసం ఇసుక విస్తరించకుండా మొక్కల పెంపకం, హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు, గోనబావిలో రూ.

కరువుకు ఆనవాళ్లు ఇక్కడే

అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాలో కరువు ఆనవాళ్లు మాత్రం ఇక్కడే కనిపిస్తాయి. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో రెండు వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఇసుకమేటలు విస్తరించాయి. వేదావతి హగరి నది పరివాహక ప్రాంతంలో విస్తరించిన వీటిని శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి జిల్లాలో కరువు ఛాయలు ఇక్కడే ప్రారంభమయ్యాయని నిర్ధారించారు. వీటిని కట్టడి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసినా అంతగా సత్ఫలితాలు ఇవ్వడం లేదు. దీని ప్రభావానికి లోనైన 10 గ్రామాలు ప్రతియేటా ఆషాఢమాసంలో వీచే గాలులకు తీవ్ర అవస్థలు పడుతుంటాయి.

మహిళా ఓటర్లే అధికం



రాయదుర్గం నియోజకవర్గంలో 3.74 లక్షల జనాభా వుండగా అందులో 48.64 శాతం అక్షరాస్యత వుంది. నియోజకవర్గంలో వున్న ఐదు మండలాల్లో 2,61,089 మంది ఓటర్లు వుండగా పురుషులు 1,29,181 మంది, మహిళలు 1,31,873, థర్డ్ జెండర్ 35 మంది వున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 77 రెవెన్యూ గ్రామాలు, 94 గ్రామ పంచాయతీలు రాయదుర్గం మున్సిపాలిటీ, కణేకల్లు మేజర్ గ్రామ పంచాయతీలు వున్నాయి.

తొలి ఎమ్మెల్యేగా స్వాతంత్ర్య సమరయోధుడు

1952లో జరిగిన తొలి ఎన్నికల్లో స్వాతంత్ర్య సమర

సంవత్సరం	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ	ఆధిక్యం
1952	జి. నాగభూషణం	కాంగ్రెస్	కేసీబీ చౌదరి	ఇండిపెండెంట్	6238
1955	శేషాద్రి	కాంగ్రెస్	పయ్యావుల కేశవన్న	ఇండిపెండెంట్	2050
1962	లక్కా. చిన్నపరెడ్డి	కాంగ్రెస్	ఎంవీ లక్ష్మీపతి	ఇండిపెండెంట్	1412
1967	తిప్పేస్వామి	ఇండిపెండెంట్	లక్కా. చిన్నపరెడ్డి	కాంగ్రెస్	5316
1972	తిప్పేస్వామి	కాంగ్రెస్	కేకే తిమ్మప్ప	ఇండిపెండెంట్	16,559
1975	(ఉ.ఎ) వెంకటనారాయణ	కాంగ్రెస్	కె. రంగప్ప	ఇండిపెండెంట్	18,080
1978	కేబీ చిన్నమల్లప్ప	కాంగ్రెస్	యు. లింగారెడ్డి	జనతా	5,228
1983	వేణుగోపాల్‌రెడ్డి	ఇండిపెండెంట్	కె. గోవిందప్ప	టీడీపీ	3,381
1985	హులికుంటప్ప	కాంగ్రెస్	యు లింగారెడ్డి	జనతా	7189
1989	వేణుగోపాల్‌రెడ్డి	కాంగ్రెస్	కె. గోవిందప్ప	టీడీపీ	8550
1994	హులికుంటప్ప	టీడీపీ	వేణుగోపాల్‌రెడ్డి	కాంగ్రెస్	20,733
1999	వేణుగోపాల్‌రెడ్డి	కాంగ్రెస్	పి. జితేంద్రప్ప	టీడీపీ	9,235
2004	ఎం. గోవిందరెడ్డి	టీడీపీ	వేణుగోపాల్‌రెడ్డి	కాంగ్రెస్	10,105
2009	కాపు రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	ఎం గోవిందరెడ్డి	టీడీపీ	14,091
2012	(ఉ.ఎ) కాపు రామచంద్రారెడ్డి	వైసీపీ	దీపక్‌రెడ్డి	టీడీపీ	32,476
2014	కాలవ శ్రీనివాసులు	టీడీపీ	కాపు రామచంద్రారెడ్డి	వైసీపీ	1,831
2019	కాపురామచంద్రారెడ్డి	వైసీపీ	కాలవశ్రీనివాసులు	టీడీపీ	14,049

ఉద్యాన పంటల సాగులో ప్రత్యేకత



వర్షాధారం కింద అత్యధిక భూభాగంలో వేరుశనగ సాగు చేస్తారు. దీనికి దీటుగా ఉద్యాన పంటలపై కూడా ఇక్కడి రైతాంగానికి మక్కువ ఎక్కువ. దానిమ్మ, అరటి, ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్, లిచ్చి, సపోట, జామ, అల్లనేరేడు, ఉల్లి, టమోట, ఖర్బూజా, పుచ్చకాయ పంటలను సాగు చేస్తారు. ఇక్కడి నుంచి విదేశాలకు కూడా ఎగుమతి చేస్తారు. కొత్త పంటల ప్రయోగం చేయడంలో రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. వర్షాధారం కింద వేరుశనగ, కంది, ఆముదం, ఉలవ సాగు చేస్తారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో తుంగభద్ర ఎగువ కాలువ వుండటంతో వరిసాగు అధికంగా జరుగుతుంది. రైతు కూలీల సంఖ్య అధిక శాతం వుండటంతో వ్యవసాయ సీజన్ కాగానే బెంగళూరుకు వలసలు వెళ్లి ఉపాధి పొందుతారు.

కర్ణాటక రాజకీయాల్లో రాయదుర్గం ముద్ర

రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన కొందరు కర్ణాటక రాజకీయాల్లో రాణించారు. డి.హీరేహాళ్ మండలంలోని ఎం.హనుమాపురం గ్రామానికి చెందిన నారా సూర్యనారాయణరెడ్డి కురుగోడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తనయుడు నారా భరత్‌రెడ్డి ప్రస్తుతం బళ్లారి నగర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వున్నారు. అదేగ్రామానికి చెందిన బసవరాజేశ్వరి బళ్లారి ఎంపీగా పలుసార్లు కాంగ్రెస్ నుంచి గెలిచారు. డి.హిరేహాళ్‌కు చెందిన హెచ్‌ఆర్‌జీ రాములు కొప్పళ ఎంపీగా గెలిచారు. కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామానికి చెందిన బి.నారాయణరెడ్డి, బి.గురునాథరెడ్డి అనంతపురం ఎమ్మెల్యేలుగా కొనసాగారు.

నాగలింగేశ్వరుడి సెంటిమెంట్

ఏ పార్టీ నేతలు అయినా
ఈ గుడిలో పూజలు చేశాకే ప్రచారం

ఎన్నికల్లో గెలవాలంటే నాగేలింగేశ్వర స్వామి ఆశీస్సులుండాలన్న సెంటిమెంట్ శింగమల నియోజకవర్గంలో ఉంది. పోటీలో నిలిచే అభ్యర్థులెవరైనా సరే బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లిలోని నాగేలింగేశ్వరస్వామి ఆలయంలో పూజల నిర్వహించి ముందుకు పోతే విజయం తథ్యమన్న నమ్మకం కొన్నేళ్లుగా ఉంది. తొలుత అనంతపురం మాజీ ఎమ్మెల్యే బి నారాయణరెడ్డి, వారి కుటుంబ సభ్యులు నీలంపల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టాడు. అప్పటి నుంచి టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులంతా ఇదే దేవాలయం లో పూజలు చేసిన తర్వాత ప్రచారం మొదలుపెట్టడం అనవాయితీగా మారింది. ప్రస్తుతం పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు సైతం ఇదే దేవాలయంలో తొలి పూజ నిర్వహించి ప్రచారం ప్రారంభించిన విషయం తెలిసిందే.

\- బుక్కరాయసముద్రం



నాగలింగేశ్వర స్వామి ఆలయం



రైతులను ఆదుకుంటాం. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనా కాలంలో సబ్సిడీపై ఇచ్చే బిందు, తుంపర్ల

బిందు, తుంపర పరికరాలేవీ జగనన్నా?

పరికరాలకు మంగళం పాడాడు. కరువు జిల్లాలో అరకొరగా ఉన్న నీటి వసతితో పంటలు సాగుచేయడానికి ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడేవి. అవసరం ఎంతోమంది రైతులు వీటికోసం నేటికి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ సాయం లేకపోవడంతో అప్పులు చేసి బహిరంగ మార్కెట్‌లో పరికరాలు కొనలేక, పంటలు సాగు చేయలేక సతమతమవుతున్నారు.

\- నంబులపూలకుంట

పది ఫలితాల్లో బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ



రామ్‌కార్తీక్ 592 | గోపిక 588 | షబ్రిన్ 588 | మహిత 586 | చార్వి 582 | జాహ్నవి 582 | వరుణ్‌సందేశ్ 582



చరితారెడ్డి 581 | చిత్రహాసిని 581

కదిరిఅర్బన్, ఏప్రిల్ 23: పది పట్టణంలోని బ్లూమూన్ పాఠశాల విద్యార్థులు గత సోమవారం విడుదలైన టెన్త్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించార ని కరెస్పాండెంట్ శివశంకర్ తెలిపారు. 115మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణలయ్యారన్నారు. వారిలో జ్యోష్ణవి 594, రామకార్తిక్ 592, షమ్రీన్ 588, గోపిక 588, మహిత 586, చార్వి 582, జాహ్నవి 582, వరుణ్‌సందేశ్ 582, చరితారెడ్డి 581, చిత్ర హాసిని 581, మృదుల 581, ఈ. జాహ్నవి 581, సోమశేఖర్ 581, నందకిశోర్ 580 మార్కులు సాధించారన్నారు.

సాధన పాఠశాలలో...



యోజన 595 | చరిస్మా 589 | సునంద 586 | ప్రసూన 586

ఇక సాధన పాఠశాల విద్యార్థులు 58 మందికిగాను అందరూ ఉత్తీర్ణులైనట్లు కరెస్పాండెంట్ గౌస్‌పీర పేర్కొన్నారు. వారిలో యోజన 595, చరిస్మా 589, సునంద 586, ప్రసూ న 586, ఉజిప్ 582, ఉమ్మేషరియా 578, లేఖన 574, జ్ఞానకీర్తి 573, నిషాంత్ 573, రాణి 573, సంతోష్‌రెడ్డి 571 మార్కులు సాధించినట్లు చెప్పారు.

టీడీపీలోకి 40 కుటుంబాల చేరిక



టీడీపీలోకి చేరినవారితో పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, ఏప్రిల్ 23: మండలకేంద్రంలో వైసీపీకి చెందిన సాకే సుధాకర్ ఆధ్వర్యంలో 40 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. ధర్మవరంలో మంగళవారం వారు నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌ను కలిసి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

ధర్మవరంరూరల్, ఏప్రిల్23: మండలంలోని నాగలూరు పెద్దవంకలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ నరేం ద్ర తెలిపారు. మంగళవారం స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఆయ న తన సిబ్బందితో వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకున్నారు. మృతుడికి 30 నుంచి 35సంవత్సరాల మధ్య వయసు ఉండవచ్చన్నారు. తెలుపు షర్టు, నీలం రంగుప్యాంట్ ధరించాడన్నారు. ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే 9440796834 కు సమాచారం అందించాలన్నారు. కాగా మృతుడి శరీరం నల్లగా మారిపోవడంతో రెండురోజుల క్రితం ఎవరో చంపేసినట్లుగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

సత్యకుమార్ విజయానికి కృషి చేయండి



మాట్లాడుతున్న సినీనటుడు సాయికుమార్

ధర్మవరం, ఏప్రిల్ 23: ధర్మవరంలో సత్యకుమార్ నామినేషన్‌కు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, అభిమానులు భారీగా తరలిరావడం చాలా సంతోషంగా ఉందని సినీనటుడు సాయికుమార్ తెలిపారు. సత్యకుమార్ విజయానికి ప్రతిజ్ఞ్యరూ కృషి చేయాలని కోరారు. సత్యకుమార్ నామినేషన్ కార్యక్రమానికి సాయికుమార్‌తో పాటు కేంద్రమంత్రి వీకేసింగ్, నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నేత చిలకం మధు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నామినేషన్ దాఖలు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ.. సత్యకుమార్ విజయానికి తాను కూడా నాలుగు రోజుల పాటు ధర్మవరంలో మకాం వేసి ప్రతిసెంటర్‌లో ఓటర్లను కలిసి ఉత్తేజపరచడానికి మళ్లీ వస్తున్నానన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. అనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ...ధర్మవరంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి నుంచి ప్రజలు విముక్తిని కోరుతున్నారన్నారు. ఈసారి ఎన్నికలలో ధర్మవరంలో మార్పు తథ్యమన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... నామినేషన్‌కు అశేష జనవాహిని తరలిరావడం రావడం చూస్తుంటే సత్యకుమార్ గెలుపు ఖాయమని అనిపిస్తోందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపే శక్తి సత్యకుమార్‌కు మెండుగా ఉందన్నారు. అనంతరం చిలకం మధు మాట్లాడుతూ... ధర్మవరంలో కేతిరెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిని ఇంటికి పంపపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.

ఉరకలెత్తిన ఉత్సాహం

ధర్మవరంరూరల్: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు తరలివచ్చారు. దీంతో పట్టణ పురవీధులు పసుపు, కాషాయం, జనసేన జెండాలతో నిండిపోయాయి. ఈ నామినేషన్ ర్యాలీకి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో వారిలో ఉత్సాహం ఉప్పొంగింది. ఎన్టీఆర్ సర్కిల్‌లో టీడీపీ మహిళ నాయకురాళ్లు వేయ్ దరువెయ్ అంటూ టీడీపీ పాటలకు డ్యాన్స్‌లు వేశారు. మరికొంతమంది సత్యకుమార్ యాదవ్ బొమ్మలతో కూడిన గొడుగులతో ఉత్సాహంగా కదిలారు. ఎండమండుతున్న అభిమానులు అక్కడే ఉంటూ ఉత్సాహాన్ని కనబరిచారు.

కేంద్రమంత్రికి ఘనస్వాగతం..

ధర్మవరంరూరల్: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం కేంద్రమంత్రి విజయ్‌కుమార్‌సింగ్(వీకేసింగ్) ధర్మవరం వచ్చారు. మండలంలోని పోతుకుంట వద్ద హెలీకాప్టర్‌లో ల్యాండింగ్ అయి అక్కడినుంచి ప్రత్యేక వాహనంలో ధర్మవరం వచ్చారు. హెలీప్యాడ్ వద్ద టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, మహేష్‌చౌదరి, విజయసారథి, రాఘవరెడ్డి, రాంపురం శీనా, నాగేంద్రరెడ్డి, పరిసేసుధాకర్, బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టవంశీ, ఎస్సీమోర్చా గుడిసె దేవానంద తదితరులు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి భారీ షాక్..

- వైసీపీకి గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరిన ప్రధాన అనుచరుడు కోటిబాబు దంపతులు
- సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్‌యాదవ్ కూడా..



కేంద్రమంత్రి సమక్షంలో బీజేపీలోకి చేరుతున్న కోటి బాబు దంపతులు

ధర్మవరం, ఏప్రిల్ 23: నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయన ప్రధాన అనుచరులంతా ఒక్కొక్కరుగా ఇతర పార్టీల్లోకి చేరుతున్నారు. దీంతో వైసీపీ శిబిరంలో ఆందోళన మొదలైంది. ప్రధానంగా నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం అటు బీజేపీ, ఇటు టీడీపీలోకి చేరుతుండటంతో వైసీపీ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలో తాజాగా ఎమ్మెల్యేకి ప్రధాన అనుచరుడు, బత్తలపల్లికి చెందిన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాశ్‌బాబు, ఆయన సతీమణి, బత్తలపల్లి జడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, ఆయన సోదరులు ఎంపీటీసీ సభ్యుడు కోటినరేశ్, ఉపసర్పంచ్ కోటిగోపీనాథ్‌తో పాటు పలువురు బీజేపీలోకి చేరారు. వారు పట్టణంలో మంగళవారం కూటమి అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్, టీడీపీ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో, కేంద్రమంత్రి విజయ్‌కుమార్‌సింగ్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కోటి కుటుంబానికి బత్తలపల్లి మండలంలో బలమైన వర్గం ఉంది. వీరి చేరికతో బత్తలపల్లిలో బీజేపీ బలం అమాంతం పుంజుకుంది. వైసీపీ ఓటు బ్యాంకుకు మాత్రం భారీగా గండిపడినట్టు అయింది. అదే విధంగా ముదిగుబ్బ మండలంలో సామాజికవేత్త గడ్డంరాజగోపాల్‌యాదవ్ తమ అనుచరవర్గంతో కేంద్ర మంత్రి సమక్షంలో బీజేపీలోకి చేరారు. ఈయన రాకతో ముదిగుబ్బ మండలంలో ఓ సామాజికవర్గం పూర్తిగా బీజేపీకి మద్దతుపలికే అవకాశం కనిపిస్తోంది. ఇదే కాకుండా ఎమ్మెల్యేసామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసరెడ్డి కూడా వైసీపీకి గుడ్‌బై చెప్పి బీజేపీలోకి చేరడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

గీతామందిరంలో పౌర్ణమి వేడుకలు



ప్రత్యేకాలంకరణలో వేణుగోపాలస్వామి

నల్లచెరువు, ఏప్రిల్ 23: మండలకేంద్రంలోని గీతామందిరంలో మంగళవారం చైత్ర మాసం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం చేపట్టారు. ప్రతినెలా పౌర్ణమికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

కన్నులపండువగా చెన్నకేశవుడి రథోత్సవం



రథంపై ఊరేగుతున్న చెన్నకేశవస్వామి

తాడిమర్రి, ఏప్రిల్ 23: మండల కేంద్రం లో లక్ష్మీతారమ చెన్నకేశవస్వామి ఆలయం వద్ద మంగళవారం స్వామివారి బ్రహ్మరథోత్స వ వేడుక కన్నులపండువగా సాగింది. ఉద యం 5గంటలకే అర్చకులు ఆలయంలో మూ లవిరాట్‌కు పలు అభిషేకాలు, అలంకరణలు చేశారు. అనంతరం మహాగణపతిపూజ, చె న్న కేశవుడి అష్టోత్తరణ నామావళి పారాయ ణం చేశారు. తర్వాత 10గంటలకు స్వామివారి మడుగు తేరును లాగారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తిని రథంపై కొలువుతీర్చి గ్రామమంతా ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా బండ లాగుడు పోటీలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం



లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం

బుక్కపట్నం, ఏప్రిల్ 23: మండలకేంద్రంలో మంగళవారం లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ప్రధానార్చకుడు హరీష్‌స్వామి ఉదయమే ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ప్రత్యేకపూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన రథం పై లక్ష్మీనారాయణస్వామివారి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చారు. తర్వాత పూజలు చేసి రథాన్ని ముందుకు కలిగించారు. ఈ ఉత్సవంలో జనసేన సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు, టీడీపీ ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా పలువురు దాతలు భక్తులకు మజ్జిగ, అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- ఎన్నికల ప్రచారంలోటీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర



పెడపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూర



టీడీపీలోకి చేరినవారితో మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి రూరల్, ఏప్రిల్ 23: ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెడపల్లి పంచాయతీలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేసి వాటి వల్ల కుటుంబంలోని అందరికీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. చంద్రబాబు సీఎం అయితే వాటిని అమలు చేస్తారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఐదేళ్ల ప్రజా సంక్షేమం మరిచి స్వలాభం చూసుకున్నారని తెలిపారు. ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే నియోజకవర్గానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తొలుత గ్రామాల్లో ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండలకన్వీనర్ విజయ్‌కుమార్, పైపల్లి సర్పంచు ప్రవీణ్, నాయకులు శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, బొమ్మయ్య, శ్రీరాంనాయక్, నాగరాజు, మహేష్, రాజేంద్రనాయక్ జనసేన, బీజేపీ, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

నల్లమాడ: మండలంలోని రెడ్డిపల్లిలో పల్లె సింధూరా రెడ్డి, యువనాయకుడు పల్లె క్రిష్ణకిశోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్‌పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సింధూర మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తననను, ఎంపీగా బీకే పార్థసారథిని గెలిపించాలని కోరారు. డబ్బు, మద్యం ప్రలోభాలకు గురికావొద్దని ఓటర్లకు సూచించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

200 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

ఓబుళదేవరచెరువు: మండలంలోని కొండకమర్ల పంచాయతీ కేంద్రంలో వైసీపీ యువనాయకుడు ఎద్దుల ప్రమోద్‌రెడ్డితో పాటు సుమారు రెండువందల కుటుంబాలు వారు ఆ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో వారందరూ టీడీపీలోకి చేరారు. వారికి పల్లె కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసీపీ అవినీతి పాలనతో విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. భూదందాలు, లిక్కర్ మాఫియా, గంజాయి రాజ్యమేలుతున్నాయన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అరాచకాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని అన్నారు. భూదందాలు, వసూళ్లకు పాల్పడే ఆ ఎమ్మెల్యేని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, ఎంపీగా పార్థసారథిని గెలిపించాలని కోరారు. టీడీపీలో చేరిన వారిలో ఎద్దుల ప్రమోద్‌రెడ్డి, ఎద్దుల మహేశ్వర్‌రెడ్డి, సామల గంగిరెడ్డి, క్రిష్టారెడ్డి, కేశయ్యగారిపల్లి తండా గోపీ నాయక్, కొండకమర్ల రవీంద్ర, గంగిరెడ్డి, లక్ష్మణ, ఎస్. ఆంజనేయులు, ఎస్ సోమశేఖర్, చెన్నకేశవులు, ఆనంద్ రెడ్డి, రమణారెడ్డి, ఎం. నరేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, న్యాయవాది రాజశేఖర్, మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, సర్పంచ్ రేణుకాబాయి, నాయకులు పీట్ల సుధాకర్, ఆర్ఎంపీ జాకీర్, పొగాకు అహ్మద్, బడిశం రామాంజనేయులు, జెరిపిటి అంజనప్ప, ఐటీడీపీ షాన్వాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతలో జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం ప్రారంభం



అనంతపురంలోని జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం

అనంతపురం అర్బన్, ఏప్రిల్23: నగరంలో జీఆర్‌టీ జ్యువెలర్స్ 60వ షోరూం ఈ నెల 15వ తేదీన ఘనంగా ప్రారంభమైంది. ఆభరణాల రంగంలో 1964వ సంవత్సరం నుంచి నమ్మకం, స్వచ్ఛత, నైపుణ్యానికి చిహ్నంగా నిలుస్తోంది. జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో వజ్రాలు, ప్లాటినం, రత్నాలు పొదిగిన బంగారం, వెండి ఆభరణాలను రూపొం దించారు. టైమ్‌లెస్ క్రియేషన్లు, ప్రతిష్ఠాత్మకమైన జ్ఞాపకాలను కలిగి ఉండటంతో లెక్క లేనన్ని ప్ర త్యేక లక్షణాలు అంతర్భాగంగా ఉన్నాయి. ఈ జ్యువెలర్స్ 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న నగరంలోని సప్తగిరిసర్కిల్ సమీపంలో 60వ షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. కొత్త ఆభరణాల కొనుగోలులో ప్రతి గ్రాము బంగారంపై రూ. 50 తగ్గింపు ధరతో పాటు బంగారు ఆభరణాల మార్పిడిపై గ్రాముకు అదనంగా రూ.50ను వినియోగదారులు పొందేలా అవకాశంకల్పించారు. వజ్రాలు, అన్ కట్ వజ్రాల(సాలిటైర్‌లు మినహా) విలువపై రూ. 10 శాతం తగ్గింపు, వెండి వస్తువుల మేకింగ్ చార్జీలపై 25 శాతం, వెండి ఆభరణాల ఎమ్మార్పీపై 10 శాతం తగ్గింపు పొందవచ్చు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఎండీ జీఆర్ రాధాకృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, అనంత పద్మనాభన్ కోరారు.

పాఠశాలలకు వేసవి సెలవులు



ఊర్లకు బయలుదేరుతున్న విద్యార్థులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 23: ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు బుధవారం నుంచి వేసవి సెలవులు ఇవ్వడంతో మంగళవారం విద్యార్థులకు ఊర్లకు బయలు దేరారు. మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు ఒకరికొక్కరు బైబై చెప్పుకుంటూ పెట్టెబేడ సర్దుకుని స్వ గ్రామాలకు ప్రయాణమయ్యారు.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

పుట్టపర్తి, ఏప్రిల్ 23: పట్టణంలో మంగళవారం సాయంత్రం సత్యసాయి గిరి ప్రదక్షిణను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో గణేష్‌గేట్ వద్ద సత్యసాయి రథానికి ప్రత్యేక అలంకరణచేసి పూజలు చేశారు. అనంతరం రథాన్ని లాగుతూ గిరిప్రదక్షిణ నిర్వహించారు. గోకులం, ఎనుమలపల్లి గణేష్ సర్కిల్, పెట్రోల్‌బంకు, చింతతోపు, గోవిందపేట, శివాలయం గోపురం వీధి మీదుగా గణేష్‌గేట్ వద్దకు చేరుకుని మంగళహారతితో ప్రదక్షిణ ముగించారు.



సత్యసాయి గిరిప్రదక్షిణలో భక్తులు

బడుగులకు అండగా ఉండేది టీడీపీనే: కందికుంట



బ్రాహ్మణపల్లిలో ప్రచారం చేస్తున్న కందికుంట వెంకటప్రసాద్



33వ వార్డులో ప్రచారం చేస్తున్న కందికుంట యశోదాదేవి

కదిరిఅర్బన్, ఏప్రిల్ 23: బడుగు, బలహీన మైనార్టీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా ఉండేది టీడీపీనేనని టీడీపీ కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చెర్లోపల్లి, దిన్నెమీదపల్లి, ఎగువపల్లి, దిగువపల్లి, బత్తలపల్లి, కారెడ్డిపల్లి, సున్నపుగుట్టతండా గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే ఆ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. టీడీపీ బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. అలాగే రైతులకు, కూలీలకు కూడా ఉపాధి కల్పించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించలేకపోయిందన్నారు. కూ టమి అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీకే పార్థసారథిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోగునూరు చెన్నకేశవులు, హరి, చిన్నానాయుడు, రామచంద్ర, గంగులప్ప, కొండయ్య, మనోహర్‌నాయుడు, సుధాకర్, నరసింహులు, నరసింహారెడ్డి, రామాంజి, నాగేంద్ర నాయక్, వినయ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లికి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాల వారు టీడీపీలోకి చేరారు. పట్టణంలోని కందికుంట ని వాసంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కందికుంట కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అల్లాముస్తఫా, డైమండ్ ఇర్ఫాన్, లక్ష్మీనారాయణ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

కందికుంట యశోదాదేవి ముమ్మర ప్రచారం

కదిరి: పట్టణంలోని 33వ వార్డులో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి ముమ్మర ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలపై వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకటప్రసాద్‌ను ఎమ్మెల్యేగా, బీకే పార్థసారథిని ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించండి



కార్యాలయంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కృష్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్, ఏప్రిల్ 23: ఆరోగ్యసూత్రాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి ఎంఎల్‌హెచ్‌పీలకు సూచించారు. జిల్లా కేంద్రంలోని సూపర్‌స్పెషాలిటీ వద్ద నున్న జిల్లా వైద్యఆరోగ్యశాఖాధి కార్యాలయంలో మంగళవారం ఆయన జిల్లాలోని 41 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఎంఎల్‌హెచ్‌పీలకు ప్రజారోగ్యం పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ప్రజలకు ఆరోగ్య పరిజ్ఞానం పెంపొందేలా ఆరోగ్య సూత్రాలను తెలియజేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యసూత్రాలపై అవగాహన కల్పించి మాతృశిశుమరణాలను జరగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం డాక్టర్ నాయక్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజు, ఫ్యామిలీ ప్లానింగ్ ఫిజీషియన్ డాక్టర్ రవిశంకర్, జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి నారాయణస్వామి, జిల్లా టెక్నికల్ కన్సల్టెంట్ శ్వేత, జిల్లా స్థాయి మెడికల్ ఆఫీసర్ వహాధుర్య పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

పెనుకొండ, ఏప్రిల్ 23: శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్థానిక బోయపాళ్యంలోని రామభద్రాలయంలో సీతారామ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. సాయంత్రం కోలాటం, చెక్కభజన, తదితర సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి వేద పండితులు పంచాంగం శేషప్ప స్వామి, ఆదినారాయణ మూర్తి.. సీతారామ కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు.

నిడిమామిడమ్మ ఉత్సవాలు

మడకశిర రూరల్: మండలంలో ప్రసిద్ధి చెందిన జమ్మానిపల్లి నిడిమామిడమ్మదేవి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని అమ్మవారి మూల విరాట్‌కు ఉదయం అభిషేకాలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ హోమాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

కొల్హాపురమ్మకు గంగపూజ

రొళ్ల: మండలంలోని ఆధ్యాత్మిక క్షేత్రమైన రత్నగిరిలో వెలిసిన కొల్హాపురి మహాలక్ష్మి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పాలబావిలో గంగపూజను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి పాలబావిలో గంగపూజ చేశారు. కార్యక్రమానికి స్థానికులే కాకుండా, కర్ణాటక ప్రాంతం నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు.

అనంతలో జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం ప్రారంభం


అనంతపురంలోని జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం

అనంతపురం అర్బన్, ఏప్రిల్23: నగరంలో జీఆర్‌టీ జ్యువెలర్స్ 60వ షోరూం ఈ నెల 15వ తేదీన ఘనంగా ప్రారంభమైంది. ఆభరణాల రంగంలో 1964 వ సంవత్సరం నుంచి నమ్మకం, స్వచ్ఛత, నైపుణ్యానికి చిహ్నంగా నిలుస్తోంది. జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో వజ్రాలు, ప్లాటినం, రత్నాలు పొదిగిన బంగారం, వెండి ఆభరణాలను రూపొం దించారు. టైమ్‌లెస్ క్రియేషన్లు, ప్రతిష్ఠాత్మకమైన జ్ఞాపకాలను కలిగి ఉండటంతో లెక్కలేనన్ని ప్ర త్యేక లక్షణాలు అంతర్భాగంగా ఉన్నాయి. ఈ జ్యువెలర్స్ 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న నగరంలోని సప్తగిరిసర్కిల్ సమీపం లో 60వ షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. కొత్త ఆభరణాల కొనుగోలులో ప్రతి గ్రాము బంగారంపై రూ. 50 తగ్గింపు ధరతోపాటు బంగారు ఆభరణాల మార్పిడిపై గ్రాముకు అదనంగా రూ.50ను వినియోగదారులు పొందేలా అవకాశంకల్పించారు. వజ్రాలు, అన్‌కట్ వజ్రాల(సాలిటైర్‌లు మినహా) విలువపై రూ.10 శాతం తగ్గింపు, వెండి వస్తువుల మేకింగ్ చార్జీలపై 25 శాతం, వెండి ఆభరణాల ఎమ్మార్పీపై 10 శాతం తగ్గింపు పొందవచ్చు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఎండీ జీఆర్ రాధాకృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, అనంత పద్మనాభన్ కోరారు.

'టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం'

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 23: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో పట్టు రైతులకు అనుకూలంగా ప్రకటించడంపై పట్టురైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు ఇస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో జపాన్ ప్రభుత్వం సహాయంతో మొదలు పెట్టిన జైకా ప్రాజెక్టును పూర్తి చేసి పట్టురైతుల ఆదాయాన్ని భారీగా పెంచుతామని చంద్రబాబు తెలపడం చాలా ఆనందంగా ఉందన్నారు.

పురంలో పరిపూర్ణానందస్వామి నామినేషన్

హిందూపురం, ఏప్రిల్ 23 : బీజేపీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటానని పలుమార్లు ప్రకటించిన పరిపూర్ణానందస్వామికి టికెట్ రాలేదు. దీంతో ఆయన హిందూపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. మొదట సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆర్‌ఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలు అందజేశారు.

టీడీపీ పాలనలోనే బలిజలకు సంపూర్ణ గౌరవం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత


సమావేశంలో మాట్లాడుతున్న సవిత

గోరంట్ల, ఏప్రిల్ 23: టీడీపీ అధికారంలో ఉండగా బలిజలను ఎంతో గౌరవించిందని, కాపు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమపథకాలు, విదేశీ విద్యతో వారి అభివృద్ధికి తోడ్పడిందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత పేర్కొన్నారు. గోరంట్లలోని ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సవితో పాటు ఎన్నిక పరిశీలకులు నరసింహరావు రాయల్ హాజరయ్యారు. ఈసందర్భంగా బలిజ సంఘం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. బ లిజ భవన నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని నరసింహరావు తెలిపారు. అనంతరం సమిత మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వస్తే లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. వాటిపై ఉన్న అప్పులు చెల్లించి, ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్ది, వేలాదిమందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామన్నారు. సాయం చేయడమే తమ తమ కుటుంబం నైజమని ప్రజల నమ్మకాలను నెరవేరుస్తానన్నారు. తనను, పార్థసారథిని గెలిపించాలని కోరారు. బలిజ కమ్యూనిటీ భవనం, రాయల ఉత్సవాలు, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో చరిత్రకారుడు మైనాస్వామి, టీడీపీ కన్వీనర్ సోముశేఖర్, బలిజ నాయకులు డాక్టర్ రవితేజ, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, సంతోష్, నారాయణస్వామి, శ్రీనివాసులు, పులేరు శీనా, నరసింహమూర్తి, బాలాజీరాయల్, మల్లికార్జున తదితరులున్నారు.

టీడీపీలోకి 150కుటుంబాలచేరిక

పెనుకొండ టౌన్: గోరంట్ల మండలానికి చెందిన సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆ మండలం నుంచి 150 కుటుంబాలు టీడీపీలో చేరారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి సవిత వారికి మంగళవారం కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పరిగి మండలం విట్టాపల్లికి చెందిన వైసీపీ మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ప్రస్తుత వార్డు సభ్యుడు రాజగోపాలరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

నేడు సవిత నామినేషన్

పెనుకొండ టౌన్/ హిందూపురం అర్బన్: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత నామినేషన్ బుధవారం భారీ జనంద్రం మధ్య వేయనున్నారు. పెనుకొండ రామభద్రాలయం వద్ద నుంచి ఉదయం 9 గంటలకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆమె నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆశీర్వదించాలని సవిత కోరారు.

అభివృద్ధి కావాలా.. అరాచకం కావాలా..?

మీరే నిర్ణేతలు: ఎమ్మెల్యే బాలకృష్ణ


తప్పెట కొడుతున్న బాలకృష్ణ

హిందూపురం, ఏప్రిల్ 23 : రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడు కావాలా, లేక అరాచక పాలన తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే సైకో కావాలా మీరే నిర్ణయించుకోండని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం లేపాక్షి మండలంలోని కల్లూరు, నాయనపల్లి, కొండూరు, చోళసముద్రం, బిసలమానేపల్లి, లేపాక్షి పంచాయతీ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్యకు మహిళలు హారతులు పట్టారు. పలువురు మహిళలు ఆయనకు బొట్టు పెట్టారు. లేపాక్షి ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. ఓ మహిళ కొమ్ము ఊది స్వాగతం పలికారు. లేపాక్షి బస్టాండులో ఆయన ర్యాలీ గంటల తరబడి కొనసాగింది. కొండూరులో ఎమ్మెల్యే బాలకృష్ణ తప్పెటకొట్టి మీకు పెద్దమాదిగనై అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండూరులో ఆయన మాట్లాడుతూ 'మీ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నా'రు. రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం, అసమర్థ ప్రభుత్వం రాజ్యమేలుతోందన్నారు. రాయలసీమను ఎన్టీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన బాటలో చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్టీఆర్ హయాంలో గురుకుల, సంక్షేమ పాఠశాలలు నిర్మించారన్నారు. బీసీలకు పదవులు, రాజ్యాధికారాన్ని ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దన్నారు. తెలుగువాడు ఢిల్లీ వీధుల్లో తలెత్తుకునేలా చేశాడన్నారు. పల్లెల్లో బాలకృష్ణను చూటానికి మహిళలు, వృద్ధులు, చిన్నారు లు పెద్దఎత్తున తరలి వచ్చారు. పలుచోట్ల వైసీపీ సానుభూతిపరులు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు.

వలంటీర్ల రాజీనామా

గోరంట్ల, ఏప్రిల్ 23: మండలంలోని 13మంది గ్రామ వలంటీర్లు మంగళవారం విధులకు రాజీనా మా చేసినట్లు ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తెలిపారు మందపల్లి పంచాయతీ లో తొమ్మిది మంది, గోరంట్లలో నలుగురు వలంటీర్లు రాజీ నామా చేశారన్నారు. మండలంలో 443మంది వలంటీర్లు పనిచేస్తుండగా, ఇప్పటివరకు 285మంది విధులకు రాజీనామా చేశారని ఆయన తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, ఏప్రిల్ 23: మండలంలోని గుట్టిపల్లి తండాకు చెందిన చంద్రకళాబాయి అనే మహిళ కుటుంబ కలహాలతో విషద్రావకం తాగి మంగళవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గుట్టిపల్లి తండాకు చెందిన దివాకర్‌నాయక్, చంద్రకళాబాయి దంపతుల మధ్య వివాదం నెలకొనంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన చంద్రకళాబాయి క్రిమిసంహారక మందు తాగింది. అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబసభ్యులు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె పరిస్థితి విషయంగా ఉండడంతో 108లో మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

నేహ హత్యను ఖండిస్తూ ఏబీవీపీ ధర్నా

పావగడ, ఏప్రిల్ 23: కర్ణాటక రాష్ట్రం హుబ్బళ్లి పట్టణంలోని ఎమ్మెస్సీ విద్యార్థిని నేహ హీరేమఠ హత్యను ఖండిస్తూ పావగడలోని ఏబీవీపీ వైద్యకీయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. హుబ్బళ్లి నగరంలోని బీవీబీ కాలేజీలో ఎమ్మెస్సీ చదువుతున్న నేహహీరేమఠను ఫయాజ్ అనే వ్యక్తి తొమ్మిదిసార్లు కత్తితో పొడిచి దారుణంగా చంపిన ఘటన క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యుడిని కఠినంగా శిక్షించాలని డాక్టర్ శశికిరణ్, రవిశంకర్‌నాయక్, అశోక్, రామాంజనేయ విద్యార్థులతో కలిసి గ్రేడ్-2 తహసీల్దార్ నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు.

ఎంఎస్ రాజు నామినేషన్‌కు తరలిరండి: టీడీపీ నాయకులు

మడకశిరటౌన్, ఏప్రిల్ 23: టీడీపీ కూటమి నియోజకవర్గం అభ్యర్థి ఎంఎస్ రాజు బుధవారం నామినేషన్ వేయనున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆయన మంగళవారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌కు చేరుకోవాలని కోరారు. **రొళ్ల:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి మండలం నుంచి భారీసంఖ్యలో తరలిరావాలని టీడీపీ మండల నాయకులు కోరారు. **గుడిబండ :** టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎస్ రాజు మడకశిరలో బుధవారం నామినేషన్ వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప ఓ ప్రకటనలో కోరారు.

26లోగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

గోరంట్ల, ఏప్రిల్ 23: ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి ఈనెల 26 వరకు అవకాశముందని ఏఆర్వో, తహసీల్దార్ అక్బల్‌బాషా తెలిపారు. ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను ఈ నెల 26లోగా అందజేయాలని ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. ఉద్యోగులు ఎక్కడివారైనా తాము పనిచేసే చోట ఫారం 12 సమర్పించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు విధులు నిర్వహించే ప్రదేశం నుంచి ఫెసిలిటేషన్ సెంటర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చన్నారు. పోలింగ్ రోజు అత్యవసర సేవలు అందించే 33 శాఖల వారు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చన్నారు.

26న మండల సమావేశం

గోరంట్ల, ఏప్రిల్ 23: స్థానిక ఎంపీడీఓ కార్యాయంలో ఈనెల 26న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.